జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

**WANTED**

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి | బుధవారం, 12 మార్చి 2025 | సంపుటి : 15 | సంచిక : 190 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## గంజాయి, మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం

### రాష్ట్రంలో శాంతిభద్రతలకు పెద్దపీట

అత్యాచారాలు చేసి తప్పించుకకోవడం కుదరదు

ఆడబిడ్డలకు రక్షణగా శక్తియాప్ తీసుకొచ్చాం

వివేకా హత్య వెనక అసలు కోణం అప్పుడు అర్థం కాలే

తానెప్పుడూ హత్యా రాజకీయాలను ప్రోత్సహించను

అసెంబ్లీలో సీఎం చంద్రబాబు నాయుడు వెల్లడి



అమరావతి,మార్చి11(ప్రజాజ్యోతి): ఆడ బిడ్డలపై అత్యాచారం చేసిన వారు ఇకపై తప్పించుకోలేరని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. రాష్ట్రంలో మత విద్వేషాలు లేని వాతావరణం ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ముఠాల కుమ్ములాటలు..ఇక చెల్లవని..రాష్ట్రంలో రౌడీలు ఉండడానికి వీల్లేదని ఆయన స్పష్టం చేశారు. రౌడీయిజం చేసి తప్పించుకుంటామంటే కుదరదన్నారు. భూ వివాదాల తోపాటు భూ కబ్జాలు భయంకరంగా ఉన్నాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయితే భూ కబ్జాలపై ప్రత్యేక చట్టలున్నాయని.. అవి గుజరాత్ అమలు చేస్తోందన్నారు. భూ కబ్జాలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించేలా పకడ్బందీ చట్టాలు తీసుకు వస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. మంగళవారం సీఎం చంద్రబాబు అసెంబ్లీలో మాట్లాడుతూ.. తాను సైతం ఎన్నికల హడావుడిలో ఉండి వైఎస్ వివేకా హత్యపై అర్థం కానీ పరిస్థితి నెలకుందని వివరించారు. హోమ్ మంత్రి, ఉన్నతాధికారులు, డిజిపి ఇంతమంది ఉండి కూడా వైఎస్ వివేకా హత్య అర్థం కాలేదన్నారు. తామంతా తొలుత గుండెపోటు మిగతా 2లో..

### జనాభా పెరుగుదల ప్రస్తుత ఆవశ్యకత

సాధారణ కాన్పులు పెరగాల్సి ఉంది

సిజేరియన్లు తగ్గేలా చర్యలు తీసుకోవాలి

జనాభా పెరుగుదల అన్న లక్ష్యంతో ముందుకు వెళుతున్నాం

సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టీకరణ

అమరావతి,మార్చి11(ప్రజాజ్యోతి): జనాభా తగ్గడం వల్ల ఎంపీ సీట్లు తగ్గుతాయనే భావన ఉంది. నేనలా ఆలోచించటం లేదు. మనకు దేశం ముఖ్యం.. తర్వాతే రాష్ట్రం. దక్షిణాది రాష్ట్రాలు మేల్కొనాల్సిన సమయం వచ్చింది. జనాభా పెరుగుదల గురించి ఆలోచించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఏపీ ప్రణాళిక విభాగం ఆధ్వర్యంలో అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో 'పాపులేషన్ డైనమిక్ డెవలప్‌మెంట్' సదస్సు జరిగింది. ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న సీఎం మాట్లాడుతూ... సాధారణ ప్రసవాలు పెరగాలి, సిజేరియన్లు తగ్గాలన్నారు. రెండు జీతాలు, ఒక్క సంతానం చాలని చాలా మంది అనుకుంటున్నారు. జనాభా పెరుగుదలపై నిశ్శబ్దం వీడాలి, చర్చ జరగాలన్నారు. ప్రభుత్వం కూడా జనాభా పెరుగుదలకు చర్యలు తీసుకుంటోందన్నారు. ప్రసూతి సెలవులు ఎన్ని కాన్పులకైనా ఇస్తామని సీఎం ప్రకటించారు.
మన కుటుంబ వ్యవస్థ ప్రపంచంలోనే అద్భుతం. జనాభా పెంచాలనే ప్రతిపాదనతో ఇప్పుడు ముందుకెళ్తున్నాం. తెలుగువారు ప్రపంచంలో అన్ని చోట్లా కీలకంగా పనిచేస్తున్నారు. కీలక రంగాల్లో అగ్రగామిగా ఉన్నారు. జపాన్, జర్మనీ.. భారతీయుల కోసం ఎదురు చూస్తున్నాయి. ప్రపంచంలోని ప్రతి కంపెనీని భారతీయులే నడపాలని కోరుకుంటున్నా. తెలంగాణకు అధిక ఆదాయం రావటానికి అప్పట్లో తెదేపా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలే కారణం అని పునరుద్ఘాటించారు. నిత్య విద్యార్థిని, నిరంతరం నేర్చుకోవటం నాకు ఇష్టం. నీటి లభ్యత , ఆహారం ఉత్పత్తి పెరగకుండా జనాభా పెరిగితే ఇబ్బందులు వస్తాయి. అందుకే జనాభా నిర్వహణ గురించి ఇప్పుడు చర్చ చేస్తున్నాం. అప్పట్లో జనాభా తగ్గుదల గురించి గట్టిగా పని చేశా.

## మూడేళ్లలో అమరావతి నిర్మాణం పూర్తి

రాజధాని నిర్మాణం కోసం వివిధ మార్గాల ద్వారా నిధులు

గతంలో 30వేల ఎకరాలు కావాలన్న జగన్ అమరావతిని నిర్లక్ష్యం చేశారు

### అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో మంత్రి నారాయణ వెల్లడి



అమరావతి,మార్చి11(ప్రజాజ్యోతి): ఏపీ రాజధాని అమరావతి నిర్మాణంపై పురపాలకశాఖ మంత్రి నారాయణ కీలక ప్రకటన చేశారు. రాజధాని అమరావతి నిర్మాణానికి 64,721 కోట్లు ఖర్చవుతుందని.. వచ్చే మూడేళ్లలో రాజధాని నిర్మాణం పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. అమరావతి నిర్మాణానికి 30 వేల ఎకరాలు కావాలని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన మాజీ సీఎం జగన్.. ఆ తర్వాత ప్లేట్ ఫిరాయించారని ఎద్దేవా చేశారు. రాజధాని నిర్మాణం కోసం బహుళ పక్ష ఏజెన్సీలు, భూములు అమ్మడం, లీజుల ద్వారా నిధులు సేకరిస్తామని చెప్పారు. అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల్లో బీజేపీ ఎమ్మెల్యే సుజనా చౌదరి అడిగిన ప్రశ్నకు మంత్రి నారాయణ సమాధానమిచ్చారు. అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్(ఏజీసీ)లో ఇళ్లు, భవన నిర్మాణాలు, ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్,ఎల్పీఎస్ మౌళిక సదుపాయాల అభివృద్ధి కోసం 64,721.48 కోట్లు ఖర్చవుతుందని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. ఈ నిధులను మిగతా 2లో..

### ఎన్నికల ప్రక్రియ ఓటర్ల జాబితాపై ఈసీ స్పందన

సమస్యలు తెలియచేయాలని పార్టీలకు సూచన

న్యూఢిల్లీ,మార్చి11(ప్రజాజ్యోతి): దేశవ్యాప్తంగా జరిగే ఎన్నికల పక్రియ, ఓటర్ల జాబితాపై ప్రతిపక్షాలు కొంతకాలంగా పలు సందేహాలు వ్యక్తం చేస్తున్న నేపథ్యంలోనే మిగతా 2లో..



## అమెరికా స్టాక్ మార్కెట్లలో భారీ కుదుపు

దాదాపు రూ.349 లక్షల కోట్లు మేరకు ఆవిరి

### ఆర్థిక వ్యవస్థ పటిష్టంగానే ఉందని వైట్‌హౌజ్ ప్రకటన

న్యూయార్క్,మార్చి11(ప్రజాజ్యోతి): అమెరికా స్టాక్ మార్కెట్లు దాదాపు 20 రోజుల వ్యవధిలోనే భారీగా పతనం అయ్యాయి. స్టాక్స్‌లోని మదుపర్ల సంపద 4 ట్రిలియన్ డాలర్ల మేర అంటే దాదాపు రూ.349 లక్షల కోట్లు మేరకు ఆవిరైపోయింది. ఇది యూకే, ఫ్రాన్స్ వంటి దేశాల జీడీపీ కంటే ఎక్కువ కావడం గమనార్హం. ముఖ్యంగా అమెరికా ఫెడరల్ గవర్నమెంట్ షట్‌డౌన్ భయాలు సూచీలను వెంటాడుతున్నాయి. దీనికి ట్రంప్ అస్థిర విధానాలు తోడయ్యాయి. ఓవైపు మారెట్లు పతనం అవుతున్నా.. ఆర్థిక వ్యవస్థ మాత్రం బలంగానే ఉందని శ్వేతసౌధంలోని ది నేషనల్ ఎకనామిక్ కౌన్సిల్ అధిపతి కెవిన్ హస్సెట్ట్ చెప్పారు. ఆర్థిక మాంద్యం భయాలను తోసిపుచ్చారు. ఆర్థిక వ్యవస్థ బలంగా ఉందని చెప్పేందుకు పలు కారణాలున్నాయన్నారు. ఇక సుంకాల విషయంలోని అస్పష్టత త్వరలోనే తొలగిపోతుందన్నారు. ఇక పన్ను కోతలు పెట్టుబడులను ప్రోత్సహిస్తాయని ఆశాభావం వ్యక్తంచేశారు. తాజా పరిస్థితుల నేపథ్యంలో ఇన్వెస్టర్లు ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేట్లపై తీసుకొనే నిర్ణయం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఎస్అండ్‌పీ 500 సూచీ ఫిబ్రవరి 19వ తేదీన నమోదు చేసిన మిగతా 2లో..



### గ్రూప్-2 పరీక్షా ఫలితాలు విడుదల

హైదరాబాద్,మార్చి11(ప్రజాజ్యోతి): ప్రభుత్వ శాఖల్లోని ఖాళీల భర్తీకి నిర్వహించిన గ్రూప్-2 పరీక్ష



ఫలితాలు మంగళవారం సాయంత్రం విడుదలయ్యాయి. జనరల్ ర్యాంకింగ్ లిస్టును టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో పొందుపరిచింది. 783 పోస్టుల భర్తీకి 2022లో గ్రూప్-2 నోటిఫికేషన్ విడుదలకాగా, 5 లక్షలకుపైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. అయితే ఈ పరీక్షలకు 46 శాతం మంది అభ్యర్థులు మాత్రమే హాజరయ్యారు. అంటే సగానికి సగం మంది మాత్రమే గ్రూప్-2 పరీక్షలను రాశారు. 2024 డిసెంబర్ 15, 16న పరీక్షలు నిర్వహించారు.

### రెండునెలల్లో ట్రిపుల్ ఆర్‌కు అనుమతులు

కేంద్రమంత్రి గడ్కరీ హామీ ఇచ్చారు

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి

న్యూఢిల్లీ,మార్చి11(ప్రజాజ్యోతి): రీజినల్ రింగ్‌రోడ్డు కు సంబంధించిన అన్ని అనుమతులు రెండు నెలల్లో ఇస్తామని, అన్ని క్లియరెన్స్‌లు వచ్చాక ప్రధాని దృష్టికి తీసుకెళ్తామని కేంద్ర మంత్రి గడ్కరీ హామీ ఇచ్చారని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. రీజినల్ రింగ్‌రోడ్డు, హైవేల కోసం గడ్కరీతో సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 'సంగారెడ్డి - భువనగిరి - చౌటుప్పల్ వరకు ఆర్ఆర్ఆర్ టెండర్ల పక్రియ పూర్తయింది. మిగతా 2లో..

## రాష్ట్రంలో 125 కొత్త స్పెషల్ నీడ్స్ పాఠశాలలు

### అసెంబ్లీలో వెల్లడించిన మంత్రి లోకేశ్

అమరావతి,మార్చి11(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో 125 కొత్త స్పెషల్ నీడ్స్ పాఠశాలలను ప్రతిపాదించామని శాసనసభలో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేష్ వెల్లడించారు. స్పెషల్ నీడ్స్ పిల్లలు ఇంట్లో ఉన్నప్పుడు తల్లిదండ్రులు అనేక సమస్యలు ఎదుర్కొంటుంటారని.. వారి అవసరాలను ఆసరాగా తీసుకొని ప్రైవేటు సంస్థలు కొన్ని రూ.50 వేలు కూడా వసూలు చేస్తున్నాయని మంత్రి తెలిపారు. అంశాన్ని శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ ప్రస్తావించారు. స్పెషల్ నీడ్స్ పిల్లలకు టీచర్ అండ్ స్టూడెంట్ రేషియోను మెయింటైన్ చేయాలని.. అప్పుడే వారి కాళ్లపై వాళ్లను నిలబట్టడానికి అవకాశమేర్పడుతుందని ఎమ్మెల్యే తెలిపారు.దీనిపై మంత్రి లోకేష్ సమాధానమిస్తూ.. కేంద్ర ప్రభుత్వం రీహాబిలిటేషన్ కౌన్సిల్ ఏర్పాటు చేసి, 21 రకాల దివ్యాంగుల్లో 9 రకాల వారికి స్పెషల్ ఎడ్యుకేషన్ ఇవ్వాలని నిర్ణయించిందన్నారు. వీరి కోసం రాష్ట్రంలో 679 భవిత సెంటర్లు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి సెంటర్‌కు ఇద్దరు ఐఈఆర్ పిల్లలు చొప్పున 1358 మంది టీచర్లు ఉన్నారని తెలిపారు. ఈ సెంటర్లలో 41,119 మంది రిజిస్టర్ చేసుకున్నారన్నారు. కేంద్ర బడ్జెట్‌లో కేటాయించిన నిధుల మేరకు 2025-26కు గాను ప్రతి మున్సిపాలిటీకి ఒక సెంటర్ చొప్పున మరో 125 కొత్త సెంటర్లను ప్రతిపాదించామని చెప్పారు. నూరుశాతం మంజూరవుతాయని బలంగా నమ్ముతున్నామన్నారు. టీచర్- స్టూడెంట్ రేషియో ప్రకారం ప్రైమరీలో 1:10, సెకండరీలో 1: 15 ఉండాలన్నారు. సెకండరీలో రిక్రూట్‌మెంట్ చేయాల్సి ఉందని తెలిపారు. పిల్లలను, వారి కుటుంబాలను ఆదుకోవాలనే లక్ష్యంతో ఉన్నామని స్పష్టం చేశారు.



## వైసిపి హయాంలో భారీగా భూ కుంభకోణాలు

భూహక్కుల పునరుద్దరణకు కేంద్రం చొరవ తీసుకోవాలి

లోక్‌సభలో ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయులు

న్యూఢిల్లీ,మార్చి11(ప్రజాజ్యోతి): గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో భారీగా భూ కుంభకోణం చోటు చేసుకుందని టీడీపీ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు విమర్శించారు. ఈ వ్యవహారంలో జోక్యం చేసుకుని నిజమైన యజమానులకు భూ హక్కులు పునరుద్ధరించేందుకు సహకరించాలని కేంద్ర ప్రభుత్వానికి ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు విజ్ఞప్తి చేశారు. మంగళవారం లోక్‌సభలో జీరో అవర్‌లో గత జగన్ ప్రభుత్వంలో రాష్ట్రంలో జరిగిన భూ కుంభకోణాలపై ఆయన గళం విప్పి.. వాటిని ఎండగట్టారు. 40 వేల ఎకరాల అసైన్డ్ భూములను అక్రమంగా ఫ్రీహోల్డ్‌గా మార్చారని ఆరోపించారు. దీని వల్ల ప్రభుత్వ ఖజానాకు రూ.14,831 కోట్ల నష్టం వాటిల్లిందని ఆయన పేర్కొన్నారు. అలాగే గత వైసీపీ పాలనలో.. కేంద్ర నిధుల దుర్వినియోగం పై నిష్పక్షపాతంగా విచారణ జరపాలని ఈ సందర్భంగా కేంద్రాన్ని ఆయన కోరారు. ఏపీ ప్రభుత్వం సవరించిన కొత్త ల్యాండ్ రీ సర్వే, టైట్లింగ్ యాక్ట్‌కు అనుమతి తెలపాలని కేంద్రానికి ఆయన కీలక సూచిన చేశారు. ఇక సరిహద్దు రాళ్లకు వైఎస్ జగన్ బొమ్మ వేయడం ద్వారా రూ.700 కోట్ల ప్రజా ధనాన్ని మిగతా 2లో..

# సంపాదకీయం

## చట్టసభలను చులకన చేయడం తగదు !

చట్టసభలకు ఎన్నికైన వారు..సభకు, ప్రజలకు జవాబుదారీగా ఉండాలి. ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పునకు అనుగుణంగా నడుచుకోవాలి. సభలో ప్రజల పక్షాన నిలబడాలి. హోదాతో సంబంధం లేకుండా నడుచు కునేలా చూసుకోవాలి. అయితే తెలుగు రాష్ట్రాల్లో విచిత్ర పరిస్థితి నెలకొంది. ప్రతిపక్షహోదా కలిగిన బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ చట్టసభలకు రావడం లేదు. సభలో ప్రజాసమస్యలపై చర్చించడం లేదు. ప్రతిపక్ష హోదా ఉన్నా కూడా యాన సభకు రాకుండా మొహం చాటేస్తున్నారు. పదేళ్లపాటు సిఎంగా పని చేసిన కెసిఆర్ విపక్షానికి పరిమితం కావడంతో ఇక ప్రజలతో పనేం అన్న విధంగా వ్యవహరిస్తున్నారు. ఈ ప్రభుత్వం బాగా పనిచేయడం లేదని, ఇక అంతు తేలుస్తానని బయటనుంచి మాట్లాడుతున్నారు. కానీ సభకు వచ్చి సమసయలను ప్రస్తావించడం, తన ప్రభుత్వ హయాంలో జరిగిన మంచిచెడులను చర్చించడం జరగడం లేదు. ఇది ఓ రకంగా ప్రజలను అవమానించడం తప్ప మరోటి కాదు. అలాంటప్పుడు జీతభత్యాలు తీసుకోరాదు. నిజానికి ప్రజాప్రతినిధులకు జీతభత్యాలు, పెన్షన్లపై చర్చించాలి. వారికి కోట్లాది రూపాయలు చెల్లించాల్సిన అవసరమేముందో తేల్చాలి. ప్రజలు పన్నుల రూపంలో కట్టిన డబ్బుతో వారు సుఖాలు అనుభవిస్తున్నారు. ఇకపోతే ఎ.పి అసెంబ్లీలో జగన్ మోహన్ రెడ్డికి ప్రతిపక్ష నేత హోదా ఇచ్చే అంశం మీద ఆసక్తికర చర్చ జరుగుతున్న విషయం తెలిసిందే. ప్రతిపక్షహోదా ఇస్తే తప్ప సభకు రానని మూర్ఖంగా వాదించడం జగన్‌కే చెల్లింది. 11 సీట్లతో ప్రతిపక్ష హోదా రావాలంటే రాదు. దానికి సభా సంప్రదాయాలు, నియమాలు ఉన్నాయి. ఐదేళ్లు ముఖ్యమంత్రిగా, గతంలో ఎంపిగా పనిచేసిన జగన్ చట్టాల గురించి తెలుసుకోకుండా సభకు రానని చెప్పడం ఎన్నుకున్న ప్రజలను అవమానించడం తప్ప మరోటి కాదు. ప్రతిపక్షహోదా ఉన్న కెసిఆర్ రావడం లేదు..విపక్ష హోదా లేదు కనుక రాను పో అని జగన్ అంటున్నారు. ఇలాంటి నేతలను నమ్ముకుంటే ప్రజలు నట్టేట మునగడం ఖాయం. జగన్‌కి ప్రతిపక్ష హోదా ఇవ్వాలా వద్దా అనేది రాజకీయ నిర్ణయం కాదు. ఈ విషయంలో పార్లమెంటరీ సంప్రదాయాలు ఏం చెబుతున్నాయో పరిశీలించాలి. పార్లమెంటులో లేదా, అసెంబ్లీలో రాజకీయ పార్టీగా గుర్తింపు పొందాలంటే కొన్ని నిబంధనలు పాటించాలి. రాజకీయ పార్టీగా గుర్తింపు పొందితే, ఆ పార్టీ పార్లమెంటు లేదా అసెంబ్లీ ప్రాంగణంలో కొన్ని వసతులు పొందడానికి వీలుంటుంది. ఇటువంటి గుర్తింపు సభాపతి నుంచి వస్తుంది. ఎన్నికల సంఘం దగ్గర రాజకీయ పార్టీగా నమోదు చేసుకొని ఎన్నికల్లో పోటీ చేస్తాయి రాజకీయ పార్టీలు. అటువంటి పార్టీలకు చట్టసభలో ఒక సీట్ వున్నా అవి పార్లమెంటులో రాజకీయ పార్టీలుగానే కొనసాగుతాయిగానీ సభాధ్యక్షుడి గుర్తింపు వుండదు. సభాధ్యక్షుడి గుర్తింపు పొందితేనే సభా ప్రాంగణంలో కార్యాలయానికి గది కేటాయింపు వంటి వసతుల కల్పనకు అవకాశం ఉంటుంది. స్పీకర్ ఆధ్వర్యంలో పనిచేసే బిజినెస్ అడ్వైజరీ కమిటీ సమావేశాలకు పిలుపు వస్తుంది. వసతుల కల్పనకు నిబంధనలు వేరుగా ఉంటాయి. దీనికి సంబంధించి పార్లమెంటులో మూడు నిబంధనలు పొందుపరిచారు. వాటినే అసెంబ్లీల్లో పాటిస్తున్నారు. కనీసం పదిశాతం సీట్లు పొందిన వారికే విపక్షపార్టీగా గుర్తింపు దక్కుతుంది. గత పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీకి విపక్షహోదా దక్కలేదు. అది కావాలని ఆ పార్టీ పట్టుబట్టలేదు. ఫలితంగా పది సంవత్సరాలు లోక్‌సభలో ప్రతిపక్ష నేత అన్న వ్యవస్థ లేకుండా గడిచింది. 2014లోనూ, 2019 లోనూ కాంగ్రెస్ పార్టీ అతి పెద్ద ప్రతిపక్ష పార్టీగా ఉన్నప్పటికీ దానికి పదో వంతు సంఖ్యా బలం లేదు. పదో వంతు సంఖ్యా బలం లేనప్పుడు ప్రతిపక్ష గ్రూప్‌గా గుర్తిస్తారుగాని ప్రతిపక్ష పార్టీగా గుర్తించక పోవటం గతంలో కూడా జరిగింది. 1984లో ఇందిరా గాంధీ హత్యానంతరం జరిగిన ఎన్నికల్లో లోక్‌సభలో అతి పెద్ద ప్రతిపక్షంగా ఏ జాతీయ పార్టీ నిలువలేదు. ప్రాంతీయ పార్టీ అయిన తెలుగు దేశానికి ప్రతిపక్ష గ్రూప్ అన్న గుర్తింపు దక్కింది. అయితే చట్టంలో ప్రతిపక్ష నేతగా గుర్తింపు పొందాలంటే పదో వంతు సభ్యులుండాలన్న నిబంధన అన్నది సంప్రదాయంగా వస్తున్న నిబంధన మాత్రమే. 1977లో మొదటిసారి ప్రతిపక్ష నాయకుడు అనే వ్యవస్థ ఏర్పడింది చట్టం ద్వారా. అయితే 1977లో అప్పటి జనతా ప్రభుత్వం ప్రవేశపెట్టిన చట్టం ప్రతిపక్ష నాయకుడిగా గుర్తింపునకు కనీస సభ్యుల సంఖ్యను సూచించలేదు. సభలో అధికారపార్టీని వ్యతిరేకించే పార్టీలలో ఎక్కువమంది సభ్యులుండే పార్టీనేతను ప్రతిపక్ష నేతగా సభాధ్యక్షులు గుర్తిస్తారని పేర్కొన్నది. సభలో అధికార పక్షాన్ని వ్యతిరేకించే ప్రతిపక్ష పార్టీలు సమాన సంఖ్యా బలం కలిగి వుంటే ఏ పార్టీ నేతను ప్రతిపక్ష నాయకుడుగా గుర్తించాలనేది ఆ యా పార్టీల స్థితిగతుల ఆధారంగా సభాధ్యక్షుడు నిర్ణయిస్తారు. ఆ విధంగా సభాధ్యక్షుడి గుర్తింపు పొందిన ప్రతిపక్ష నేతకు కొన్ని సదుపాయాలు కల్పిస్తారు. సభ లోపల వెలుపలా కూడా. జీత భత్యాలు, వాహనం, సహాయ సిబ్బంది, అధికారిక నివాసం మొదలైనవి వస్తాయి.. ప్రతిపక్ష నేతకు కాబినెట్ మంత్రి హోదా కల్పించటం ఒక సంప్రదాయంగా వస్తున్నది. అయితే ఇక్కడ ముఖ్యమైన అంశం ఏమిటంటే ఒక పార్టీకి చట్టసభలో గుర్తింపు పొందటానికి అవసరమైన సభ్యులే లేకపోతే, అలాంటి పార్టీ నాయకుడికి ప్రతిపక్ష హోదా ఇచ్చే ప్రసక్తే లేదనేది 2014లో నాటి లోక్‌సభ స్పీకర్ తేల్చేశారు. ఇది రాజకీయపరమైన నిర్ణయం. ఈ వాదన 2014లో తెర మీదకు వచ్చింది. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పదో వంతు సభ్యులు కూడా లేరు. కాంగ్రెస్ పార్టీ దానిమీద ఏమీ రాద్ధాంతం చెయ్యలేదు. సభా కార్యకలాపాలకు దూరంగానూ లేదు. ప్రతిపక్ష నాయకుడిని సంప్రదించవలసిన ప్రతి సందర్భంలోను అప్పుడు కాంగ్రెస్ పార్టీ లోక్‌సభాపక్ష నేత అధీర్ రంజన్ చౌదరిని ప్రభుత్వం సంప్రదించింది. రాజ్యాంగ బద్ధమైన పదవులకు నియామకాలు చేసే కమిటీలో ప్రతిపక్ష నేత కూడా సభ్యుడు. ఉదాహరణకు కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన అధికారి నియామకం. అటువంటి నియామకాలప్పుడు ప్రతిపక్ష నేత హోదా ఇవ్వకున్నా నరేంద్ర మోడీ ప్రభుత్వం అధీర్ రంజన్ చౌదరిని సంప్రదించింది. ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే ప్రతిపక్షనేత హోదా కావాలని జగన్ పట్టుబట్టడం అసమంజసం. తనకు దక్కదని తెలిసి కూడా ఆ హోదా కోసం ఆరాటపడటం హుందాతనం అనిపించు కోదు. సభలో మాట్లాడటానికి కేటాయించే సమయం రాజకీయ పక్ష సభ్యుల సంఖ్యాబలం మీద ఆధారపడి ఉంటుంది. మాట్లాడే హక్కు ప్రతి సభ్యుడికీ ఉంటుంది. ఎంతసేపు అనేది సభాపతి నిర్ణయం. ప్రతిపక్షనేత గనుక కచ్చితంగా ఇంత సమయం కేటాయించాలి అన్న నిబంధన ఏమీ లేదు. తనకు 40 శాతం ఓట్లు వేసిన ప్రజల పక్షాన పోరాడాల్సిన సమయంలో హోదా ఇవ్వలేదనే వంకతో అసెంబ్లీకి రాకపోవటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం. ఇది కెసిఆర్, జగన్ ఇద్దరికీ వర్తిస్తుంది. సభకు ఎన్నికయ్యాక సమావేవాలకు హాజరు కావాల్సిందే. ప్రజల పక్షాన నిలబడాల్సిందే. అంతే తప్ప తమ మూర్ఖ వాదనలతో ప్రజలను చులకన చేయడం సరికాదు.

# గంజాయి, మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం



మొదటిపేజీ తరువాయి..

20 ఏళ్ల తర్వాత ఇప్పుడు జనాభా పెరుగుదల గురించి మాట్లాడాల్సి వచ్చింది.రూ.లక్ష కోట్ల పెట్టుబడులు వచ్చేలా అమరావతి నిర్మాణం చేపట్టామని అన్నారు. ప్రధానిమోదీ వికసిత్ భారత్, నేను విజన్ 2047 అంటున్నాం. ఐదేళ్లుగా రాష్ట్రంలో ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారు. అమరావతి నిర్మాణం కొనసాగి ఉంటే ఈపాటికి ఇక్కడ రూపురేఖలు మారిపోయేవి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణ పనులు త్వరలో ప్రారంభమవుతాయి. రూ.లక్ష కోట్ల పెట్టుబడులు వచ్చేలా అమరావతి నిర్మాణం జరగబోతోంది. ఎస్ఆర్ఎం యూనివర్సిటీ విస్తరణకు అవసరమైన భూమి, నీరు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం. అంకుర కేంద్రం ఏర్పాటు చేయాలని ఎస్ఆర్ఎంను కోరా. ఉద్యోగాలు చేసే వారిని కాకుండా ఉద్యోగాలు ఇచ్చే వారిని తయారు చేయాలని సూచించా. రాష్ట్రంలో ఇప్పుడు 2.58 లక్షల తలసరి ఆదాయం మాత్రమే ఉంది. 2047 కల్లా ప్రజల తలసరి ఆదాయం రూ.58 లక్షలకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నాం అని చంద్రబాబు వివరించారు. పది సూత్రాల ప్రణాళికతో ముందుకు వెళ్తున్నాం. పేదరికం లేని సమాజం కోసమే పీ4 విధానం. పేదలను పైకి తెచ్చేందుకు ప్రభుత్వాలు చేసే పనులతో పాటు మీరు కూడా సహకరించాలి. ప్రభుత్వ- ప్రైవేటు భాగస్వామ్యంతో సంపద పెరిగేలా ప్రణాళికలు రూపొందించాలి. ఉద్యోగాల కల్పన చాలా ముఖ్యం. హార్డ్ వర్క్ కంటే స్మార్ట్ వర్క్ ముఖ్యం. పని విధానంలో మార్పులు రావాలి. ఉత్పాదకత పెరిగేలా, ఫలితాలు ఉండేలా పని చేయాలి. చదువుకున్న మహిళలు ఇంటి నుంచే పని చేసేలా ప్రణాళికలు. మగ వారికంటే మహిళలు బాగా పని చేయగలుగుతారు. ఐటి ఉద్యోగుల్లో మహిళలు మగవారి కంటే ఎక్కువ జీతాలు పొందుతున్నారు. సాంకేతికత సాయంతో వ్యవసాయం చేయాలి. గ్రీన్ ఎనర్జీకి అధిక ప్రాధాన్యత ఇచ్చి ఇంధన రంగంలో అగ్రగామిగా ఎదగాలి. అమరావతి మొత్తం సోలార్ ఎనర్జీ సరఫరా ఉండేలా చూస్తాం. రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ఉపయోగించుకునేలా చర్యలు తీసుకుంటాం. అన్ని రంగాలకు క్వాంటం కంప్యూటింగ్ అనుసంధానం చేస్తామని చంద్రబాబు వివరించారు.

## వైసిపి హయాంలో భారీగా భూ కుంభకోణాలు

మొదటిపేజీ తరువాయి..

వృథా చేశారని మండిపడ్డారు. అలాగే అక్రమంగా కేటాయించిన నిషేధిత భూములతో ఇళ్ల స్థలాల పట్టాల పథకం కింద రూ.3 వేల కోట్లు దుర్వినియోగం అయ్యాయని ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు సోదాహరణగా వివరించారు. మరోవైపు నకిలీ పత్రాలతో విశాఖ,తిరుపతి,చిత్తూరులో రూ.4,939కోట్ల విలువైన పట్టణ భూములను కబ్జా చేశారని విమర్శించారు. ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ 2022లో మార్పులు చేయడం ద్వారా తన అధికారాన్ని అడ్డం పెట్టుకొని తన విధేయులకు వైసీపీ భూములు కట్టబెట్టిందని టిడిపి ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత వైసీపీ ఐదేళ్ల పాలనలో చోటు చేసుకున్న పలు అక్రమాలపై కూటమి ప్రభుత్వం విచారణ జరుపుతోంది. అందులోభాగంగా ఇప్పటికే పలు అవినీతి, అక్రమాలపై బహిర్గతం చేసింది. ఇక గత ప్రభుత్వ పాలనలో భూ కుంభకోణాలు మాత్రం లెక్కకు మిక్కిలిగా జరిగాయనే ఆరోపణలు ఉన్నాయి. అందులో పార్టీకి చెందిన పలువురు కీలక నేతల పేర్లు సైతం వెలుగులోకి వచ్చాయి. ఇక జగన్ పాలనలో మూడు రాజధానుల ప్రకటన చేసి.. మూడు ప్రాంతాల్లో అభివృద్ధి అంటూ కీలక ప్రకటన అయితే నాటి సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ చేశారు. ాానీ వాటి కోసం ఆయన చేపట్టిన చర్యలు అయితే ఏమి లేవన్న సంగతి అందరికి తెలిసిందే. ఇక ఉత్తరాంధ్రలో సైతం భారీగా భూములను ఆ పార్టీ నాయకులు ఆక్రమించుకొన్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ తరహా ఆరోపణలు నేపథ్యంలో గత వైసీపీ ప్రభుత్వంలో జరిగిన భూ కుంభకోణాలను బట్టబయలు చేయాలంటూ శ్రీకృష్ణదేవరాయులు కేంద్రాన్ని కోరారు.




## మూడేళ్లలో అమరావతి నిర్మాణం పూర్తి

మొదటిపేజీ తరువాయి..

వివిధ రూపాల్లో సేకరించి అమరావతి నిర్మాణం చేపడుతున్నామని.. బహుళ పక్ష ఏజెన్సీలు, బ్యాంకుల నుండి లోన్?లు, కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రాంటులను పొందడం ద్వారా నిధుల సేకరిస్తున్నామని తెలిపారు. రైతులకు అభివృద్ధి చేసిన ఎ÷-లాట్లను దశల వారీగా మూడేళ్లలో అప్పగించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. 2019-24 మధ్య విధానపరమైన అనిశ్చితుల కారణంగా ఈ ప్రక్రియలో జాప్యం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మీద నమ్మకంతో 58 రోజుల్లోనే 34 వేల ఎకరాలు భూమిని రైతులు ప్రభుత్వానికి ఇచ్చారని.. ప్రపంచంలోనే టాప్ 5 రాజధానిగా అమరావతి ఉండాలని సీఎం ఈ ప్రాజెక్ట్ డిజైన్ చేశారని పేర్కొన్నారు. రాజధాని నిర్మాణానికి అయ్యే ఖర్చులో ప్రపంచ బ్యాంకు, ఏడీబీ కలిసి 13,400 కోట్లు రుణం ఇస్తున్నాయని వివరణ ఇచ్చారు.కేఎఫ్‌డబ్ల్యూ బ్యాంకు 5 వేల కోట్లు లోన్ ఇస్తుంది. హడ్కో నుంచి రూ.11000 కోట్లు రుణం రెండు మూడు రోజుల్లో వస్తుంది. కేంద్రం గ్రాంట్ కింద మరో రూ.1560 కోట్లు ఇస్తుంది. అమరావతి లోపల భూములు అమ్మడం, లీజు ద్వారా అలాగే జాతీయ, అంతర్జాతీయ మార్కెట్?లో తక్కువ వడ్డీకి లోన్ తీసుకోవడం ద్వారా మిగిలిన నిధులు సమీకరిస్తామని మంత్రి నారాయణ అసెంబ్లీలో వెల్లడించారు. అమరావతిలో 106 ప్రభుత్వ, ప్రభుత్వేతర రంగ సంస్థలు తమ కార్యాలయాలు ఏర్పాటుచేసేందుకు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. టెండర్ల ప్రక్రియ పూర్తయి పనులు ప్రారంభించేందుకు లెటర్ ఆఫ్ అగ్రిమెంట్లు ఇచ్చేందుకు అథారిటీ అనుమతి తీసుకుంటున్నట్లు మంత్రి నారాయణ చెప్పారు. అమరావతిలో ట్రంక్ రోడ్లు(మెయిన్ రోడ్లు) 165 అడుగులు,185 అడుగులతో రెండేళ్లలో పూర్తి చేస్తాం.. ఎల్పీఎస్ రోడ్లు మూడేళ్లలో పూర్తి చేస్తామని తెలిపారు. సగానికి పైగా నిర్మాణం జరిగిన అధికారుల భవనాలు ఏడాదిన్నరలో.. మిగతావి రెండేళ్లు, అసెంబ్లీ, సెక్రటేరియట్, హైకోర్టు నిర్మాణాలను మూడేళ్లలో పూర్తి చేస్తామని మంత్రి నారాయణ చెప్పారు. అమరావతి నిర్మాణానికి 30 వేల ఎకరాలు కావాలని జగన్ ఇదే అసెంబ్లీ సాక్షిగా చెప్పారు. కానీ ప్రభుత్వం మారగానే ప్లేటు ఫిరాయించి మూడు ముక్కలాట ఆడి ఎక్కడా రాజధాని ఏర్పాటు చేయలేదు మండిపడ్డారు. గత ఐదేళ్లలో రాజధానికి భూములిచ్చిన రైతులను నానా ఇబ్బందులు పెట్టారు. శాడిజంతో కక్ష సాధింపుతో ఆర్ -5 జోన్ చేసి 50 వేల మందికి ఒక సెంట్ భూమి ఇచ్చారని మండిపడ్డారు. వారికి కూడా ప్రత్యామ్నాయాలు ఆలోచిస్తున్నాం.. వేరొక చోట స్థలం కేటాయించి అమరావతి భూములను రాజధాని కోసం తీసుకుంటామని స్పష్టం చేశారు. గత అయిదేళ్ల పరిణామాల వల్ల కొందరు వెనెక్కి వెళ్లారని తెలిపారు. 31 ఆర్గనైజేషన్‌లకు 629.3 ఎకరాలకు అంగీకారం తెలిపామన్నారు.

# అమెరికా స్టాక్ మార్కెట్లలో భారీ కుదుపు

మొదటిపేజీ తరువాయి..

ఆల్‌టైమ్ హై నుంచి ఇప్పటికి 8 శాతానికిపైగా విలువ కోల్పోయింది. నాస్‌డాక్ కాంపోజిట్ డిసెంబర్‌లో నమోదుచేసిన అత్యధిక విలువ నుంచి 10శాతం పతనమైంది. ఇక ఒక్క సోమవారమే 1.7 ట్రిలియన్ డాలర్ల సంపద కరిగిపోయింది. 2022 సెప్టెంబర్ తర్వాత ఈ స్థాయిలో పతనం కావడం ఇదే తొలిసారి. ఇక మస్క్ నేతృత్వంలోని టెస్లా షేర్ ధర 15శాతం పతనం కావడం గమనార్హం. డిసెంబర్ 17 నుంచి ఈ సంస్థ షేరు విలువ 50శాతం ఆవిరైంది. నాడు అత్యధికంగా 479.86 డాలర్లు ఉండగా.. నేడు అది 222.15 డాలర్లకు చేరింది. వివిధ కారణాలు కలిసి ఓ ప్యాకేజీలా మార్కెట్లను దెబ్బతీస్తున్నాయి. ముఖ్యంగా వాణిజ్య విధానాల్లో హఠాత్తుగా వస్తున్న మార్పులు, ఆర్థిక మాంద్యం భయాలు, స్టాక్స్ అధిక విలువలు వంటివి కారణమవుతున్నాయని లాజర్డ్ సీఈవో పీటర్ ఓర్స్‌జాగ్ వెల్లడించారు. ముఖ్యంగా ప్రధాన వాణిజ్య భాగస్వాములైన కెనడా, మెక్సికో, ఐరోపాతో వాణిజ్య యుద్ధాల వల్ల చాలా కంపెనీలు తమ వ్యాపార వ్యూహాలను పునఃపరిశీలిస్తున్నాయన్నారు. అమెరికాలోని భారీ సంపన్నులపై దీని ప్రభావం తీవ్రంగా ఉంటోంది. అక్కడి మార్కెట్లలో 50 శాతం విలువైన సంపద 1శాతం మంది వద్ద ఉంటుంది. ఇక 37శాతం విలువైన సంపద 10శాతం మంది వద్ద ఉంటుంది. 12శాతం వాటా 40శాతం మంది వద్ద కేంద్రీకృతమైంది. మిగిలిన 1శాతం వాటా 50శాతం మంది ప్రజల చేతిలో ఉందని ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ సెయింట్ లూయిస్ డేటా పేర్కొంది. ఇటీవల అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మాట్లాడుతూ ప్రస్తుతం దేశం మార్పు దశలో ఉందని ఓ టీవీ షోలో అభివర్ణించారు. అదే సమయంలో ఆర్థిక మాంద్యం రాదని కచ్చితంగా చెప్పలేదు. యాంకర్ అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ.. తాను అలాంటి విషయాలను ఊహించడాన్ని కూడా ఇష్టపడనని చెప్పారు. ఇప్పుడు తమ ప్రభుత్వం చాలా పెద్దపని చేపట్టిందని.. ఈ క్రమంలో మార్పు దశ ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలో మార్కెట్ పతనానికి, ఆర్థిక మాంద్యానికి ట్రంప్ సర్కారు సిద్ధమైందనే సంకేతాలున్నట్లు మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు. గోల్డ్‌మన్ శాక్స్ కూడా అమెరికాలో వచ్చే 12 నెలల్లో ఆర్థిక మాంద్యం వచ్చేందుకు 15-20శాతం అవకాశాలున్నాయని అంచనా వేసింది.



## రెండునెలల్లో ట్రిపుల్ ఆర్‌కు అనుమతులు

మొదటిపేజీ తరువాయి..

దాదాపు 95శాతం భూ సేకరణ కూడా పూర్తయింది. రూ.వెయ్యి కోట్లతో 12 ఆర్వోబీలు కూడా మంజూరు చేశారు. హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారి ఆరు లేన్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని గడ్కరీ ఆదేశించారు. హైదరాబాద్ నుంచి మచిలీపట్నం వరకు రోడ్డు విస్తరణ ఆలస్యమవుతున్నందున.. గుడిమల్కాపూర్ నుంచి విజయవాడ వరకు ఒక ప్యాకేజీ, విజయవాడ నుంచి మచిలీపట్నం వరకు మరో ప్యాకేజీగా విభజించి టెండర్లు పిలవాలని అధికారులను గడ్కరీ ఆదేశించారు. 62 కి.మీ మేర శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్‌కు సంబంధించి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి చర్చిస్తామని కేంద్ర మంత్రి చెప్పారు' అని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు.



## నిజామాబాద్ మార్కెట్‌కు పోటెత్తిన పసుపు

**గిట్టుబాటు ధరలు ఇవ్వడం లేదని రైతుల ఆందోళన**
**500 తగ్గించి కొనుగోలుకు వ్యాపారుల మెలిక**
**చేసేది లేక ఆమోదించిన రైతులు**

నిజామాబాద్,మార్చి10(ప్రజాజ్యోతి): నిజామాబాద్‌లోని మార్కెట్ యార్డుకు పసుపు పోటెత్తింది. 50 వేల బస్తాలకు పైగా అమ్మకానికి పసుపు రావడంతో రైతులతో మార్కెట్ యార్డ్ మొత్తం సందడిగా మారింది. కనీస మద్దతు ధరతో కొనుగోలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ.. రైతులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. మార్కెట్ యార్డ్ ముట్టడించి అక్కడి నుంచి బస్టాండ్ వరకు భారీ ర్యాలీ తీశారు. బస్టాండ్ ఎదుట రెండు గంటల పాటు ధర్నా చేపట్టారు. దీంతో.. నిన్న పసుపు కొనుగోళ్లు నిలిచిపోయాయి. జాయింట్ కలెక్టర్ నేతృత్వంలో వ్యాపారులు రైతులతో జరిపిన చర్చల ముగిశాయి. కటాఫ్‌కు 500 ధర తగ్గిస్తే పసుపు యథావిధిగా కొనుగోలు చేస్తామంటూ వ్యాపారులు తేల్చిచెప్పడంతో చేసేదేమీ లేక రైతులు ఒప్పుకున్నారు. దీంతో.. క్వింటాకు 500 ధర తగ్గిస్తూ, క్వింటాల్ పసుపు 9500 రూపాయలకు కొనుగోలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలోనే మార్కెట్ యార్డుకు పసుపు రైతులు పోటెత్తారు. పసుపు కొనుగోళ్లపై రైతులు అసంతృప్తి వ్యక్తం చేశారు. సీజన్ ప్రారంభం నుంచి క్వింటాల్‌కు 2 వేలకు పైగా ధర పతనం అయ్యిందని పసుపు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గత సంవత్సరం క్వింటాల్‌కు రూ.18000 వరకు ధర పలుకగా.. ఈసారి రూ. 10వేల లోపు కనీస ధర పలుకుతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. నాణ్యత వంకతో ధరలు తగ్గుతున్నాయని మార్కెట్ చైర్మన్ చెబుతుండటంపై రైతులు తప్పు పట్టారు. వ్యాపారులు, మార్కెట్ కమిటీ అధికారులు కుమ్మక్కయ్యారని రైతు సంఘాల నేతలు మండిపడుతున్నారు. పసుపునకు కనీస మద్దతు ధర చెల్లించాలని, దళారుల మోసాలకు అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం నిజామాబాద్ ప్రధాన బస్టాండ్ వద్ద పసుపు రైతులు మెరుపు ధర్నా చేపట్టారు. వరుసగా రెండోరోజూ మంగళవారం ఆందోళనకు దిగారు. పసుపు బోర్డు వచ్చినా లాభం లేకుండా పోయిందని అన్నారు. రైతులను ప్రభుత్వం మోసం చేస్తుందని, పసుపు బోర్డు పేరుతో దగా చేస్తున్నారని నినాదాలు చేశారు. కలెక్టర్ వచ్చి సమాధానం చెప్పేంతవరకు ధర్నాను విరమించబోమని మొండికేశారు.నిజామాబాద్ మార్కెట్ యార్డ్ మొత్తం దళారులు, వ్యాపారుల చేతిలో ఉందని ఆరోపించారు. రైతులకు మద్దతు ధర ఇవ్వకుండా వ్యాపారులు సిండికేట్‌గా ఏర్పడి ధరలు నిర్ణయిస్తున్నారని, మార్కెట్లో వచ్చిన పసుపునకు నాణ్యత లేదని వంక చూపుతూ రైతును నిండా ముంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మార్కెట్ యార్డుకు పసుపు తీసుకొచ్చి వారం రోజులు గడుస్తున్నా కూడా పసుపు కొనడం లేదని ఆరోపించారు. దిక్కుతోచని పరిస్థితుల్లో వ్యాపారులు చెప్పిన రేటుకు పసుపు విక్రయించి కన్నీటితో తిరిగి వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మార్కెట్ యార్డులో వందల కుప్పల పసుపు ఉన్నప్పటికీ కేవలం ఒకటి, రెండు కుప్పలను పరిశీలిస్తున్నారని, పూర్తిస్థాయిలో పసుపు పరిశీలించకుండానే నాణ్యత లేదని వంకతో కొనడానికి ఎవరు ముందుకు రావట్లేదని అన్నారు.



SHRIRAM

**వాహనముల బహిరంగ వేలం ప్రకటన**

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా ! ఈ క్రింది వాహనములు వాయిదాలు సకాలంలో చెల్లించని కారణంగా స్వాధీన పరచుకున్న వాహనములు ఉన్నవి ఉన్నట్లుగా వేలం ద్వారా విక్రయించుటకు నిర్ణయించనైనది.

| S.NO | VEHICLE NO. | CUSTOMER NAME | DESCRIPTION | MODEL |
|---|---|---|---|---|
| 1. | TS12UC-5364 | TAVU RAMAVATH | AL 2518T IL FBT-T | 2016 |
| 2. | TS29T-1117 | SHAIK SALEEM | AL 3118 SUPER FBT | 2017 |
| 3. | TS07FQ-3177 | UDAY KUMAR KANEEKANTI | EECO 5 STR PETROL 5 SEATER | 2017 |
| 4. | TS04EF-3980 | INDRA REDDY MALE | JOHN DEERE | 2015 |
| 5. | TS05UF1696 | DEVULAPALLY NARSIMHA | NEW HOLLAND 4710 | 2022 |
| 6. | TS28E-7319 | MOHAMMED ABDUL AZEEM | ZEST 1.3L XE QUADRAJET 75PS DIESEL 5 SEATER | 2018 |

**Auction Places :**

**SHRIRAM AUTO MALL,** #10/1A to 10/5 Guduru Village, Addanki Highway, MIRYALGUDA, Nalgonda Dist. - 508 207

గమనిక : ప్రకటన తేది నుండి బండి అమ్ముడు అయ్యే వరకు వర్తించును.

**SHRIRAM TRANSPORT FINANCE CO.LTD**
D.No. 19-440, 2nd floor, Satya Kamal Complex, Sagar Road, Miryalguda - 508 247. Ph: 08689-243222, 9704123962, 8096606677

# జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం



ప్రత్తిపాడు ప్రజా జ్యోతి రిపోర్టర్. వీరబాబు ఈనెల 14 జరగబోయే మీటింగ్‌కు ఈరోజు ప్రత్తిపాడు మండలం ఓమ్మింగి లో ఏర్పాటుచేసిన జనసేన మీటింగ్ రామకుర్తి కామేష్ అధ్యక్షుడు రామకుర్తి కామేష్ గారి ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కాకినాడ జిల్లా అధ్యక్షులు తుమ్మల బాబు గారు ,ప్రత్తిపాడు నియోజకవర్గ పరిశీలకులు శ్రీ అమ్మిశెట్టి వాసు గారు, గడ్డం మహాలక్ష్మి ప్రసాద్ గారు, జనసేన నాయకులు,వీర మహిళలు భారీ ఎత్తున జనసైనికులు పాల్గొన్నారు.

## 50 వేల రూపాయలు జగదాంబ అమ్మవారి ఉత్సవాలకు తపన ఫౌండేషన్ వ్యవస్థాపకులు విరాళం

– "బిజెపి మండల అధ్యక్షులు గుడ్ల రాంబాబు

– "జనసేన పార్టీ మండల అధ్యక్షులు పసుపులేటి రాము



ప్రజాజ్యోతి న్యూస్ /జీలుగుమిల్లి జీలుగుమిల్లి మండల కేంద్రంలో వేంచేసి ఉన్న జగదాంబ అమ్మవారి ఉత్సవాల సందర్భంగా తపన ఫౌండేషన్ చైర్మన్ శ్రీ గారపాటి సీతారామాంజనేయ చౌదరి గారు ఉత్సవాలు నిమిత్తం 50 వేల రూపాయలు అమ్మవారికి విరాళంగా ఇచ్చారు. బిజెపి మండల అధ్యక్షులు గుడ్లరాము గారు జీలుగుమిల్లిమండల బిజెపి సీనియర్ నాయకులు కొండపల్లి దుర్గాప్రసాద్ గారు. బిజెపి మండల వైస్ ప్రెసిడెంట్ భీమిరెడ్డిసత్య వరప్రసాద్ రెడ్డి. మండల జనసేన పార్టీ ప్రెసిడెంట్ గారు శ్రీ పసుపులేటి రాము గారు . జనసేన పార్టీ కార్యకర్తలుచేతులమీదుగా ఆలయ కమిటీ అధ్యక్షులు చిర్రి వెంకటేశ్వరరావు గారికి అమ్మవారు ఆలయం వద్ద అందజేయడం జరిగింది.

## డాక్టర్ పాండ్రంగి శారదకు నారీరత్న పురస్కారం






మెలియాపుట్టి మార్చి 11, ప్రజా జ్యోతి న్యూస్.. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని అమరావతిలో శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో పలు రంగాలలో సేవలు అందించిన వందమంది మహిళలకు నారీ రత్న ఉమెన్స్ అఫ్ ఎక్సెలెన్స్ అవార్డు 2025 పురస్కార ప్రదానం చెయ్యటం జరిగింది ఇందులో భాగంగా ఉత్కళ తెలుగు సాహితి వేదిక అధ్యక్షురాలు శ్రీకాకుళం జిల్లా మెలియాపుట్టి మండలం జాడుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయురాలైన డాక్టర్ పాండ్రంగి శారద కు విజయవాడ ఆశిష్ స్టూడియోలో నారి రత్న ఉమెన్ ఆఫ్ ఎక్సెలెన్స్ అవార్డు ఇచ్చారు. సాలువ మేమంటో తో సత్కరించారు. ఆ సమావేశంలో విజయవాడ ఐపీఎస్ ఆఫీసర్. బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు. శ్రీ శ్రీ కళా వేదిక సీఈవో కత్తిమండ ప్రతాప్ ఆధ్వర్యంలో జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి జాతీయ మహిళా అధ్యక్షురాలు చిట్టి లలిత చేతుల మీదుగా అవార్డు ప్రదానం జరిగింది. పలువురు కవులు డాక్టర్ పాండ్రంగి శారదని అభినందించారు.

## ఘనంగా మండల ఉపాధ్యక్షుడు గుమ్మడిదల వెంకట్ జన్మదిన వేడుకలు



మేడ్చల్, మార్చి 11 ప్రజాజ్యోతి న్యూస్ మేడ్చల్ మండల బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం ఉపాధ్యక్షుడు గుమ్మడిదల వెంకట్ జన్మదిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డిని కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మల్లారెడ్డి వెంకట్‌కు స్వీట్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వెంకట్ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేసే నాయకుడని ఆయన ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నాని అని అన్నారని తెలిపారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వెంకట్‌కు శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, మున్సిపల్ అధ్యక్షుడు భాస్కర్ యాదవ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బ్రెడ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఎంపిడిఒ కార్యాలయంలో ప్రభుత్వ పదకాలపై గిరిజనులకు అవగాహన సదస్సు




పాతపట్నం మార్చి 11, ప్రజా జ్యోతి న్యూస్.. బ్రేడ్స్ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో పాతపట్నం లోని ఎంపీడీఓ మీటింగ్ హాల్ లో బుధవారం నాడు ప్రభుత్వ పథకం అందని ఆదివాసీ గిరిజన కుటుంబాలకు,మండల స్థాయి అధికారులకు మధ్య ముఖాముఖీ చర్చ జరిగిందని ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జె వి రమణ వివరించారు. ఈ కార్యక్రమం కు బద్దుమర్రి, పెద్దసన్నాపురం, బైదలాపురం ఏరియా నుండి 56 మంది గిరిజనులు ,మండలస్తాయి అధికారులు ఎంపిడిఒ చంద్రకుమారి,తహసీల్దార్ కిరణ్ కుమార్, ఎంఈఓ 1 గోవిందరావు, ఎంఈఓ 2తిరుమలరావు ఎఈఓ భారతి ,బ్రేడ్స్ ప్రతినిధులు రామకృష్ణ, రామచంద్ర, ప్రసాద్, యోగేశ్వరావు పాల్గొన్నారు ఈ కార్యక్రమం లో ముందుగా ఏపిఎఫ్ ప్రాజెక్ట్ గూర్చి చెపుతూ ఈ కార్యక్రమం ప్రస్తుతం నాలుగు మండలాలు పాతపట్నం,వీరఘట్టం మండలం, మెలియాపుట్టి, సారవకోట ఏరియాలో 82 గ్రామం లో ప్రాజెక్ట్ పనిచేయడం జరుగుతుంది అని చెపుతు ముఖ్యంగా ప్రకృతి వ్యవసాయం యొక్క ఆవశ్యకత, ప్రయోజనంలు అదేవిదంగా ఎలిజిబుల్ అయి పథకం అందని ప్రతీ గిరిజన కుటుంబాల వాళ్ళను గుర్తిస్తూ వారికి ప్రభుత్వా పథకం అందేలా డిపార్ట్మెంట్ సహాయం తో ప్రయత్నం చేయటం జరుగుతుందని ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జె వి రమణ చెప్పారు. ఈ సందర్భంగా ఎంఆర్ఓ మాట్లాడుతూ గిరిజన ప్రజలు కు యే అవసరం వున్నా తప్పకుండ సహాయం చేస్తాం అన్నారు, ఆలాగే డ్రాపౌట్ లేకుండా పిల్లలు కు చదువు చదివించాలని ఎంఈఓ చెప్పారు, ఎంపీడీఓ మాట్లాడుతూ బ్రేడ్స్ స్వచ్ఛంధ సేవా సంస్థ చాలా బాగా పనిచేస్తుందని మీరు వినియోగించు కోవాలని అన్నారు.. చివరికి గ్రామస్తులు పట్టా, పెన్షన్, హౌసింగ్, రేషన్ కార్డు మొదలగు సమస్యలు కు సంబందించిన వినతి పత్రాలు అందచేశారు..

## నర్సంపేటలో రోజురోజుకు పెరిగిపోతున్న అధికార పార్టీ నాయకుల అరాచకాలు

– కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆగడాలకు అండగా పోలీసులు

– నర్సంపేటలో జరుగుతున్న అరాచకాల పైన ప్రత్యేక సమీక్ష జరపాలి

– శాంతి భద్రతలను కాపాడడంలో విఫలమైన పోలీసులు

– నిలిచిపోయిన అభివృద్ధి – నర్సంపేట మాజీ శాసనసభ్యుడు పెద్ది సుదర్శన్ రెడ్డి



నర్సంపేట, మార్చి 11 ప్రజాజ్యోతి న్యూస్ నర్సంపేట నియోజకవర్గంలో గత 15 నెలలుగా అధికార పార్టీ నాయకులు చేస్తున్న అరాచకాలు కబ్జాలు దాడుల పైన అధికారులు పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో రోజురోజుకు మరింతగా పెరిగిపోతున్నాయి. కాంగ్రెస్ పార్టీ నాయకుల అరాచకాలకు అండగా స్థానిక సీఐ నిలవడంతో అదే పనిగా రెచ్చిపోతున్నా నాయకులు. నర్సంపేటలో పోలీసుల తీరు పైన గతంలో సిపికి లేఖలు రాసిన మీడియా సమావేశాలు పెట్టి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఎలాంటి మార్పు లేదు, ప్రభుత్వ ప్రైవేటు స్థలాల పైన కన్నేసి సామాన్యులను ఇబ్బంది పెడుతున్నారు. పోలీసులు రెవిన్యూ మున్సిపాలిటీ యంత్రాంగం అధికార పార్టీ నాయకులకు పూర్తిగా అనుకూలంగా వ్యవహరించడంతో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆగడాలు రోజురోజుకు పెరిగిపోతున్నవి. 10 సంవత్సరాలుగా అభివృద్ధి, సంక్షేమం, శాంతికి నిలయంగా ఉన్న నర్సంపేట నేడు అశాంతి అల్లర్లు అరాచకం వైపు నడవడం దురదృష్టకరం. మీడియా ప్రతిపక్షాలు నర్సంపేటలో జరుగుతున్న పరిణామాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతున్న పరిష్కరించడంలో అధికార యంత్రంగం పూర్తిగా విఫలమైంది. నర్సంపేట పట్టణంలో జరుగుతున్న పరిణామాల పైన,నమోదవుతున్నా కేసుల పైనా నూతనంగా వచ్చిన సీపీ , డీసీపీ కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్ష జరపాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తూన్నాను.

## నేటి నుంచి శ్రీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



నర్సింహులపేట, మార్చి 11 ప్రజాజ్యోతి న్యూస్ మండల కేంద్రంలోని ఇంద్రకీలాద్రి పర్వతంపై కొలువు దీరిన పద్మావతి, అలివేలు మంగమ్మ సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ తరుణంలో ఆలయం పరిసరాలు బ్రహ్మోత్సవాల శోభను సంతరించుకున్నాయి. సన్నిధికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయం సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు. మార్చి 14న నిండు పౌర్ణమి హోలీ రోజున జరిగే స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి నర్సింహులపేట మండలం నుంచే కాకుండా ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్లగొండ, మహబూబాద్ జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి రానున్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా నేడు పాల్గుణ త్రయోదశి రాత్రి 8 గంటలకు తొలక్కంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానుండగా మార్చి 13న బిందె తీర్థం ప్రభోధిత ప్రబంధ సేవ కాలం పరమ పదోత్సవం, తీర్థ ప్రసాదం గోష్టి, మార్చి 14న విశ్వకే నారాధన, పుణ్యచనం, అంకురార్పణం, బేరిపూజ, దేవతా రోహణం, హోమం, బలి హరణం తర్వాత రాత్రి 8 గంటలకు స్వామివారి కల్యాణం, మార్చి 15 న హోమం, బలి హరణం, పురవీధి సేవ, తీర్థ ప్రసాద గోష్టి, మార్చి 16 న పూర్ణహుతి, ఉద్వాసన, పుష్ప యాగం, ఏకాంత సేవ, మహాదా శీర్వచనంతో ఉత్సవాలు ముగింపు జరగనున్నాయని ఆలయ కార్యనిర్వాహణ అధికారి వేణుగోపాల్ తెలియజేశారు.



## నిరుపేద కుటుంబానికి సహాయం

– దాతల సహకారంతో మూడు నెలలకు సరిపడా కిరాణం సరుకులు

– 15,500 నగదు అందించిన మానవసేవయే మాధవసేవ గ్రూప్ అడ్మిన్ బిఆర్ కే న్యూస్ రిపోర్టర్ రామాంజనేయులు

– ఆంధ్రప్రభ రిపోర్టర్ దామ లక్ష్మీనారాయణ పూర్వ స్నేహితుల సహకారంతో 48000 సహాయం అందజేత





గద్వాల( ప్రజాజ్యోతి) మర్చి 11:మానవసేవే మాధవసేవ జోగులాంబ గద్వాల జిల్లా బిఅర్ కే న్యూస్ రిపోర్టర్ రామాంజనేయులు ఆధ్వర్యంలోఎవరికైనా కష్టంవచ్చిందని తెలిసిన వెంటనే మేము ఉన్నాము అండగా అనట్టు వెనువెంటనే తను సొంతంగా ఏర్పాటు చేసుకున్న మానవసేవే మాధవసేవ గ్రూప్ నుంచి మరియు సోషల్ మీడియా తరపున ఆపద వచ్చిన ఆకుటుంబానికి సంబంధించినసమాచారాన్ని తెలియపరుస్తూ జిల్లాలో ఉన్న ఎవరికి ఏ ఇబ్బంది కలిగిన ఈ గ్రూపులో తమ కష్టాలను, ఇబ్బందులను తెలియపరిస్తే వెంటనే స్పందిస్తూ తనవంతుగా సహాయ సహకారాలు అందిస్తూ రావడం జరుగుతుందని దాతల సహకారంతో ఆయా కుటుంబాలకు ఏర్పడిన ఇబ్బందులను తీర్చుటకు తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తూ ఇప్పటికే దాదాపుగా 10 కుటుంబాలను హక్కున చేర్చుకొని వారికి దాతలు అందించినటువంటి ఆర్థిక సహాయం అందిస్తూ వారిలో మనోధైర్యాన్ని నింపుతూ ముందుకు వెళుతున్నానని.ఇదే సందర్భంలో జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్లు మండలం,చర్ల గార్లపాడు గ్రామానికి చెందిన భార్యా భర్త రెండు నెలల్లోనే ఆర్థిక ఇబ్బందుల కారణంగా అకాల మరణం చెందడం, మరియు మానసిక ఒత్తిడికి లోనై ధైర్యం చెప్పేవారు లేక ఇతరులను సహాయము కోరలేక పురుగుల మందు తాగి తేది 28:02:2025 న పురుగుల మందు సేవించి చనిపోవడం జరిగింది.దీంతో వారికి ఉన్న ముగ్గురు పిల్లలు దిక్కుతోచనే పరిస్థితిలో అనాధలుగామిగిలిపోయారు.ఈ విషయాన్ని తెలుసుకున్న బిఆర్ కె న్యూస్ రిపోర్టర్ రామాంజనేయులు తనవంతుగా సహాయ సహకారాలు అందించాలని నిర్ణయించుకునీ దీంతో తను ఏర్పాటు చేసుకున్న గ్రూపులో ఈవిషయాన్ని తెలియపరి ఇందుకు దాతలు కూడా తమవంతుగా సహకారం అందించారు.దాతల సహకారంతో మూడు నెలలకు సరిపడ నిత్యవసరవస్తువులు అలాగే 15,500 రూపాయలు దాతల సహకారంతో అందించిన ఆర్థిక సాయం ఆ కుటుంబానికి అందించడంజరిగిందన్నారు. దాతలు అందించిన ఇంటికి సరిపడా సరుకులు దాతలు అందించిన ఆర్థిక సహాయాన్ని మంగళవారం రోజు ఉదయం మల్దకల్ మండలం చర్ల గార్లపాడు గ్రామంలోని వారి స్వగృహం దగ్గర పెద్దల సమక్షంలో కుటుంబానికి అందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో రిపోర్టర్ రామాంజనేయులు, మల్దకల్ మండలం ఆంధ్రప్రభ రిపోర్టర్ దామ లక్ష్మీనారాయణ,ఆర్థిక సహాయం అందించిన దాత ఫోటోగ్రాఫర్ శేఖర్, బాల రంగడు తదితరులు ఉన్నారు.మరియ తల్లిదండ్రులు చనిపోవడంతో అనాధలుగా మిగిలిన ముగ్గురు చిన్నారులకు మల్దకల్ మండల కేంద్రానికి చెందిన ఆంధ్రప్రభ రిపోర్టర్ దామ లక్ష్మీనారాయణ పూర్వపు విద్యార్థుల అందరి సహకారంతో 48,000/- రూపాయలను ఆ కుటుంబానికి అందించినట్లు మల్దకల్ ఆంధ్రప్రభ రిపోర్టర్ ధామ లక్ష్మీనారాయణ మానవసేవయే మాధవసేవ గ్రూప్ ద్వారా తెలియపరచడం జరిగింది.

## బిజెపి గూటికి చేరిన ఆర్ఎస్ఎస్ నేత "రాంబిల్లి "



పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ : పొందూరు మండల కేంద్రానికి ఒకనాటి బిజెపి కంచుకోటగా ఉండే చేనేత, ఖాదీ నగరానికి మరోసారి పాత కళ నెరవేరబోతున్నట్లే కనిపిస్తుంది. అలనాటి పార్లమెంటరిలో రెండు స్థానాలే గెలుపొందిన బిజెపి రోజుల్లో పొందూరు మండలం బిజెపికి కంచుకోటగా నిలిచింది. ఒకవైపు ప్రజా ఉద్యమాలు ఉరకలుతిస్తూ, కమలపు జెండాలు రెపరెపలాడేవి అప్పటి పార్టీ అభివృద్ధికి కీలక సూత్రధారుల్లో ఒకరైన రాంబిల్లి నాగరాజు రాజకీయాలకు అతీతంగా కొన్నాళ్లు దూరమయ్యారు. పార్టీ కేడర్ అంతరించిపోవడంతో పాత బీజేపీ కేడర్ ను కలుపుకొని పోయే వ్యక్తిగా పేరు ఉన్న పాతతరం ఆర్ఎస్ఎస్ నేత రాంబిల్లి నాగరాజును బిజెపి పార్టీలోతిరిగి రంగ ప్రవేశం చేసేందుకు తీవ్ర కృషి ఫలించింది. విద్యావంతుడు, చురుకైన వ్యక్తిగా అందరికీ చూపరిచితుడుగావుండే రాంబిల్లిని తన తల్లి పార్టీ అయినటువంటి బిజెపిలో చేరడంతో పట్టణములో కొత్త పుంతలు తొక్కే అవకాశం కనిపిస్తుంది. ఇప్పటికే పాత కేడర్ నాగరాజు రాకతో అభినందనలు తెలియజేస్తున్నారు. పార్టీ అభివృద్దే ధ్యేయంగా వ్యూహరచన చేపడుతున్నట్లు నాగరాజు వెల్లడించారు. పట్టణ వర్తక వ్యాపారులు, గతకాల బిఎంఎస్, బీజేపీ కిషన్ మోర్చా, యువ మోర్చా, దళితమోర్చా, అఖిల భారతీయ విద్యార్థి పరిషత్, విశ్వహిందూ పరిషత్, బిజెపి సంస్కృతిక విభాగ్ వంటి ప్రజా సంఘ ప్రతినిధులు సమైక్య సమావేశం నిర్వహణకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు.

## ఉపాధి హామీ పనులపై ఆడిట్ గ్రామసభ

- కూటమి పాలనలో ఉపాధి పనులకు ఊతం
- గత ప్రభుత్వ హయంలో నిధులు అందక కాంట్రాక్టర్లు ఇబ్బంది
- ఎమ్మెల్యే ,ఎంపి ల చొరవ తో నిలిచిపోయిన పనులకు శ్రీకారం
- అధ్యక్షులు రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజీ నాయుడు



రణస్థలం , ప్రజాజ్యోతి న్యూస్: ఎచ్చెర్ల నియోజక వర్గం రణస్థలం మండలం రణస్థలం పంచాయతీలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ 2023-2024 ఆర్థిక సంవత్సరం జరిగిన పనులు నిమిత్తం ఆడిట్ గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘ అధ్యక్షులు రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజీ నాయుడు మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయములో ఎన్ ఆర్ జి ఈ నిధుల సరిగా అందక కాంట్రాక్టర్లు ఇబ్బంది పడ్డారన్నారు. అర్ధాంతరంగా ఆగిపోయిన ప్రభుత్వ భవనాలను సాధ్యమైనంత తొందరగా పూర్తి చేసేలా కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తుందన్నారు .స్థానిక ఎమ్మెల్యే నడుకుదుటి ఈశ్వరరావు ,ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ప్రత్యేక చొరవ తో శరవేగంగా పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ ఆడిటర్ ఏ రాజు , రెండు సచివాలయాల ఫీల్డ్ అసిస్టెంట్లు, సెక్రటరీ చంద్రశేఖర్ , విఆర్వో , విక్రమ్ , ఎంపీటీసీ ప్రతినిధి మజ్జి వెంకటరమణ , ఎక్స్ సర్పంచ్ మహదాసు రమణయ్య , వాళ్ళ రమణ , ఎక్స్ ఎఫ్ ఎస్ సి ఎస్ కరిమజ్జి మల్లేష్ , గొల్ల హరి , వార్డు మెంబర్లు చంద్రి నాయుడు , రౌతు రమణ , కేలం వెంకటరమణ , అప్పన్న, లంక రామారావు , చందక రమణ, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## తమ్మయ్యబాబు వల్ల నా మనోభావాలు
## దెబ్బతినలేదన్న ప్రత్తిపాడు సిహెచ్సి డాక్టర్ శ్వేత



కాకినాడ జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఇటీవల జరిగిన సంఘటనపై జనసేన పార్టీ ఇంచార్జ్ పదవి నుంచి సస్పెండ్ చేస్తూ జనసేన పార్టీ నిర్ణయం తీసుకుంది.ప్రత్తిపాడు ప్రభుత్వ ఆసుపత్రిలో ఒక రోగికి వైద్యం నిమిత్తం వరుపుల తమ్మయ్యబాబు డాక్టర్లతో దురుసుగా ప్రవర్తించాడనే కారణంగా పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకుందని తెలుసుకున్న డాక్టర్ శ్వేత లింగంపర్తి వరుపుల తమ్మయ్యబాబును వారి నివాసం వద్ద కుటుంబ సభ్యులతో కలిశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఆరోజు ప్రత్తిపాడు ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన ఘటనలో తమ్మయ్య బాబు వలన నాకు ఎటువంటి ఇబ్బంది కలగలేదని,నా మనోభావాలు దెబ్బతినలేదని డాక్టర్ శ్వేత, వారి కుటుంబ సభ్యులు మీడియా ముఖంగా తెలిపారు.

### వంకావారి గూడెంలో వాల్మీకి గిరిజన
## విజ్ఞాన కేంద్ర పాఠశాలకు సోలార్ సిస్టం ఏర్పాటు

- కాశీపట్నం ఫౌండేషన్ నిర్వాహకులు: సుబ్బారావు





ప్రజాజ్యోతి న్యూస్ /జీలుగుమిల్లి జీలుగుమిల్లి మండల కేంద్రంలో గిరిజనులలో విద్యా చైతన్యంతో పాటు.. నైతిక విలువలను, దేశభక్తిని ప్రబోధిస్తూ స్వచ్ఛందంగా భారతీ సేవా సమితి నిర్వహిస్తున్న వాల్మీకి విజ్ఞాన కేంద్రం పాఠశాల కృషి ప్రశంసనీయమైనదని కాశీపట్నపు ఫౌండేషన్ నిర్వాహకులు ఎస్ వి సుబ్బారావుఅన్నారు. నేడు వంకావారిగూడెం వాల్మీకి విజ్ఞాన కేంద్రం పాఠశాలకు కాశీపట్నపు ఫౌండేషన్, ఏలూరు వారు సుమారు ఆరు లక్షలు ఖరీదు చేసే" సోలార్ సిస్టం ఏర్పాటు చేసి పాఠశాలకు నేడు అందచేసారు. ఈ సందర్భంగా సుబ్బారావు సోలార్ సిస్టము ను ప్రారంభించినారు. సౌర శక్తి వలన విద్యుత్ని ఆదా చేయడమే కాకుండా కరెంటు ఖర్చు పాఠశాలకు తగ్గుతుందని అన్నారు. పర్యావరణానికి అనుకూలంగా సూర్యకాంతిని సోలార్ శక్తి ద్వారా విద్యుత్ గా సద్వినియోగం చేసుకోవచ్చని సోలార్ సిస్టం కాంట్రాక్టర్ సతీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి విజ్ఞాన్ కేంద్రం పాఠశాల పరిపాలన అధికారి తనికెళ్ల సత్య రవికుమార్, భారతీయ సేవా సమితి సభ్యులు గారపాటి రాంబాబు, కొండపల్లి దుర్గాప్రసాద్, వేదల జనార్దన్ రావు పాఠశాల ప్రధానాచార్యులు ఎంవీఎస్ సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

### డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన
## పథకాన్ని సక్రమంగా అమలు చేయాలి

- నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలి
- మండల విద్యాశాఖ అధికారి 2 పట్నాన రాజారావు



పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని సక్రమంగా అమలు చేయాలని మండల విద్యాశాఖ అధికారి 2 పట్నాన రాజారావు అన్నారు. పొందూరు మండలం కేశవదాసు పురం , పుల్లాజీ పేట గ్రామాలలో పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులను భోజనం రుచిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్థానిక అవసరాలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర స్థాయిలో ఒక్కొక్క జోన్ లో విద్యార్థుల అవసరాలను గుర్తించి స్థానికంగా ఉండే ఆహార పదార్థాలను మెనూలో ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు మార్చి ఏప్రిల్ వేసవి సెలవులు వరకు ఇదే నూతన మెనూ ప్రకారమే భోజనం అందించాలన్నారు. వేసవి సెలవులు అనంతరం ఇదే మెనూ కొనసాగుతోందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడమే ప్రభుత్వ ఉద్దేశ్యమని తెలిపారు. పౌష్టిక ఆహారం ఆడించడం ద్వారా విద్యార్థులు శారీరకంగా దృఢంగా , ఆరోగ్యంగా ఉంటారన్నారు. వంట కోసం నాణ్యమైన సరుకులు , తాజా కూరగాయలను వినియోగించాలన్నారు.



### గణేశుల వారి వివాహ
## వేడుకలో పాల్గొన్న మురళిరాజు



కాకినాడ జిల్లా శంఖవరం ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్ ˇంఖవరం మండలం వేళంగి గ్రామంలో గణేశుల పెద్దబ్బాయి గారి కుమార్తె వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించినఎం.ఎం.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ %డ% ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమానికి వేళంగి సర్పంచ్ గారు,వేళంగి ముఖ్య నాయకులు,జువ్వల దొరబాబు ,కోలా తాతబాబు ,దాడి పుత్రయ్య తదితరులు పాల్గొన్నారు.

### పార్టీ కార్యకర్తలకు
## ఎప్పుడు కష్టాల్లో అండగా ఉంటా



కాకినాడజిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ పిఠాపురం తెదేపా పార్టీ కార్యాలయంలో పార్టీ కార్యకర్తలతో సమావేశమైన మాజీ ఎమ్మెల్యే , ఎస్ వి ఎస్ ఎన్ వర్మ.భారీగా హాజరైన తెదేపా నాయకులు కార్యకర్తలు. రాజకీయాల్లో కొన్ని ఇబ్బందులు ఉంటాయి నియోజకవర్గ స్థాయిలోనే పదవులు విభజించాలంటే మదనపడతాం. అటువంటిది రాష్ట్రవ్యాప్తంగా పదవులు ఇవ్వాలంటే అనేక ఇబ్బందులు ఉంటాయి ఆ పరిస్థితులు అర్ధం చేసుకుంటాం. రాజకీయాల్లో కొన్ని ఇబ్బందులు ఉంటాయి నియోజకవర్గ స్థాయిలోనే పదవులు విభజించాలంటే మదనపడతాం. అటువంటిది రాష్ట్రవ్యాప్తంగా పదవులు ఇవ్వాలంటే అనేక ఇబ్బందులు ఉంటాయి ఆ పరిస్థితులు అర్ధం చేసుకుంటాం. తెదేపా కేంద్ర పార్టీ అధ్యక్షులు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుతో 23సంవత్సరాల ప్రయాణం లో ఎన్నో సమస్యలపై పనిచేసాం..ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఏ నిర్ణయం తీసుకున్న నేను గొప్ప అవకాశం గానే భావిస్తా.చంద్రబాబు అలాగే భవిష్యత్ రథ సారధి యువనాయకుడు లోకేష్ ఆదేశాలకు నేను నాకుటుంబం, నాపిఠాపురం నియోజకవర్గ తెదేపా నాయకత్వం ఎప్పుడు పార్టీ కి అండగా ఉంటాం..

### మహిళా సాధికారతే కూటమి
## ప్రభుత్వం లక్ష్యం: బొదిరెడ్డి గోపి



ఏలేశ్వరం ప్రజా జ్యోతి ప్రతినిది రాష్ట్రంలో మహిళలను అన్ని రంగాలలో అభివృద్ధి చెందే విధంగా పనిచేసే నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అని నగర పంచాయితీ కౌన్సిలర్ బొదిరెడ్డి గోపి తెలిపారు. ఏలేశ్వరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మహిళా సంఘాలు పలువురు మహిళలతో కలిసి సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం మహిళలకు అన్ని విధాల అన్యాయం చేసిందని తెలిపారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అధికారం చేపట్టిన వెంటనే 2025 బడ్జెట్ సమావేశాల్లో మహిళలకు 4332 కోట్లు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.మహిళలకు డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసింది తెలుగుదేశం ప్రభుత్వమని ప్రతి మహిళ ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు ఇప్పటికే 10 కార్యక్రమాలు కూటమి ప్రభుత్వం చేపట్టిందని,దానిలో భాగంగా అరకు టీ వంటి కార్యక్రమాల ద్వారా మహిళలను వ్యాపార రంగాలలో భాగ్య స్వామ్యం చేయనుందని వచ్చే ఉగాదికి పి 4 అని కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటిలో ఒక మహిళను పారిశ్రామికవేత్తగా తయారు చేసే విధంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. ఒక మహిళగా ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ నియోజకవర్గంలో మహిళలు,డ్వాక్రా సంఘాల పట్ల ఆమె ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ పరిపాలన కొనసాగిస్తున్నారని ఈ సందర్భంగా కొనియాడారు. ఒక మహిళగా ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ నియోజకవర్గంలో మహిళలు,డ్వాక్రా సంఘాల పట్ల ఆమె ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ పరిపాలన కొనసాగిస్తున్నారని ఈ సందర్భంగా కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్,వైస్ చైర్మన్లు వాగు రాజేష్,జొన్నాడ వీరబాబు కౌన్సిలర్లు ఎండగుడి నాగబాబు,కోణాల వెంకటరమణ, ఆనంతారపు రాజు,పెంద్ర శ్రీను,సామంతుల గోపి,కోరాడ కృష్ణ,బుగతా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ వ్యతిరేక సదస్సును జయప్రదం చేయండి: సిపిఎం పిలుపు



బద్వేల్ మార్చి 11 (ప్రజా జ్యోతి న్యూస్) మంగళవారం నాడు స్థానిక సుందరయ్య భవనం నందు భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) సిపిఎం బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో దేశ ప్రగతి అడ్డుకుంటున్న నిరుద్యోగంపై పోరాడుదామని కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ప్రభుత్వ ఆధీనంలోనే ఏర్పాటు చేయాలని మార్చి 14న కడపలో నిర్వహించే నిరుద్యోగ వ్యతిరేక సదస్సును జయప్రదం చేయాలని కరపత్రాలు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం బద్వేల్ పట్టణ కమిటీ సభ్యులు ముడియం చిన్ని మాట్లాడుతూ... దేశంలో నిరుద్యోగం రోజురోజుకీ తారాస్థాయికి చేరిందని, గ్రామీణ ప్రాంతాలలో కాయ కష్టం చేసే యువతి, యువకులు పనులు లేక ఇతర దేశాలకు ఇతర రాష్ట్రాలకు వలసలు పోతున్నారని, చదువుకున్న యువతీ, యువకులు ఉద్యోగ- ఉపాధి అవకాశాలు లేక నిరాశ విస్పృహలకు గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, అన్నీ ఉన్న అల్లుడి నోట్లో శని అన్న చందంగా దేశంలోని ప్రజల శ్రమశక్తితో సృష్టిస్తున్న సంపదను 2022-2023 ప్రపంచ అసమానతల నివేదిక ప్రకారం 1% సంపన్నులకు 22. 6% ఆదాయాలను 40.1% దేశ సంపదను సొంతం చేసుకుంటున్నారని, గణాంక లెక్కలతో రుజువు చేశారని, ఈ పరిస్థితి బ్రిటిష్ వలస పరిపాలన కాలంనాటి కన్నా కూడా ఇది చాలా ఎక్కువగా ఉందని, దేశంలోనే 50% మంది ప్రజల్లో కేవలం3% సంపద మాత్రమే ఉందని ప్రజల జీవన ప్రమాణాలు బాగా పడిపోతున్నాయని వారు వెల్లడించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థి యువకుల సమస్యలను ఆకాంక్షలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ విధానాలు పాలసీలు రూపొందించుకోవడం లేదన్నారు. బిజెపి పాలకులు యువతకు ఉపాధి కల్పించకుండా మత ఉన్మాదం వైపు మళ్ళించే ప్రయత్నం చేస్తున్నారని, నేటి యువతరం ఆలోచించి దేశంలో నిరుద్యోగ సమస్యను అర్థం చేసుకొని సరైన వైఖరిని తీసుకోవాల్సిన బాధ్యత ముఖ్యంగా విద్యాధికులైన యువతీ యువకులపై మరింత ఎక్కువగా ఉందని, మూడోసారి ప్రధాని అయినా నరేంద్ర మోడీ ఎన్నికల వాగ్దానం ప్రతి ఏటా కోటి మందికి ఉద్యోగులు మేక్ ఇన్ ఇండియా నినాదం బూటకమని తేలిపోయిందని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2 లక్షల 38వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తానన్న బాబు ఎన్నికల వాగ్దానం మాట తప్పారని, అగ్నిపథ్ పేరుతో చివరికి సైన్యంలో కూడా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ రిక్రూట్మెంట్ దేశ భద్రతకు ప్రమాదంగా పరిణమిస్తుందని, పొట్టకూటికోసం అమెరికాకు వెళ్లిన యువతకు అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు భిన్నంగా కాళ్లకు చేతులకు సంకెళ్లు వేసి మూడు యుద్ధ ఖైదీల విమానాలలో పంపిన దేశభక్తి గురించి మాట్లాడే మన ప్రధాని మోడీకి చీమ కుట్టినట్లు కూడా లేదన్నారు.గ్యాస్, చమురు ఆయుధాల కొనుగోలు చేయడానికి అమెరికాలో నిసిగ్గుగా రెండు రోజుల పర్యటన చేయడం గమనార్హం. ఈ నేపథ్యంలో నిరుద్యోగ సమస్యకు శాశ్వత పరిష్కారం సోషలిస్టు ఆర్థిక విధానాలు అమలే అనివార్యమని నినాదిద్దాం 2025 మార్చి 14వ తేదీ శుక్రవారం ఉదయం 10:30 కు కడప నగరంలోని బాలాజీ నగర్ ,ఎస్వీ డిగ్రీ కళాశాల వద్దనున్న యుటిఎఫ్ భవనం నందు జరుగు నిరుద్యోగ వ్యతిరేక సదస్సు కు పెద్ద సంఖ్యలో నిరుద్యోగ విద్యార్థి యువతి యువకులు ప్రజా అనుకూల మేధావులు హాజరుకావాలని అలాగే కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ వచ్చేవరకు పోరాడుదామని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం బద్వేలు పట్టణ కమిటీ సభ్యులు షేక్ మస్తాన్ షరీఫ్, సగిలి రాయప్ప, షేక్ ఖైరున్ బీ, పసుపుల మోక్షమ్మ, చెప్పాలి సుబ్బరాయుడు, గంప అనంతమ్మ, శాఖా కార్యదర్శులు కొండయ్య, బాలమ్మ, రత్నమ్మ, మస్తాన్ బీ. ఎస్కే ఆదిల్. ముడుమాల ఓబుల్ రెడ్డి. నాగేశ్వరి. రోజమ్మ, రత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పాలకొల్లులో ఈనెల 15 నుండి
# పాలకొల్లు కళా పరిషత్ జాతీయ స్థాయి నాటికల పోటీలు

**పాలకొల్లు. మార్చి 12. ప్రజా జ్యోతి.( కొట్టి రామం ).** పాలకొల్లు కళా పరిషత్ 16వ జాతీయ స్థాయి నాటికల పోటీలు ఈనెల 15 నుండి 17 వరకూ మూడు రోజులపాటు పాలకొల్లు బస్టాండ్ సెంటర్లో అడబాల థియేటర్ వెనుక ఏర్పాటు చేసిన ఆడిటోరియంలో జరగనున్నాయి. ఈ నెల 15న రాత్రి 7 గంటలకు నాటికల పోటీల ప్రారంభోత్సవ సభ జరుగుతుంది. సభను ప్రముఖ సినీ నిర్మాత గవర ఉదయ శ్రీనివాస్ (బన్నీ వాసు ) ప్రారంభిస్తారు. ఈ సభలో ముఖ్య అతిథిగా రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, అతిథులుగా పాలకొల్లు మాజీ ఎమ్మెల్యేలు, స్థానిక నాయకులు,పట్టణ ప్రముఖులు పాల్గొననున్నారు. సభానంతరం రాత్రి 8 గంటలకు అరవింద ఆర్ట్స్ తాడేపల్లిగూడెం వారి "విడాకులు కావాలి" నాటిక ఉషోదయ కళా నికేతన్ కాట్రపాడు వారి "కిడ్నాప్" నాటికలు ప్రదర్శింపబడతాయి. 16న రాత్రి 8 గంటలకు మిత్ర క్రియేషన్స్ హైదరాబాద్ వారి "ఇది రహదారి కాదు" నాటిక చైతన్య కళా స్రవంతి విశాఖపట్నం వారి "(అ)సత్యం" నాటిక శ్రీ మద్దుకూరి ఆర్ట్స్ క్రియేషన్స్ చిలకలూరిపేట వారి "మా ఇంట్లో మహాభారతం " నాటిక ప్రదర్శించబడతాయి. 17న రాత్రి 7 గంటలకు అమరావతి ఆర్ట్స్ గుంటూరు వారి "చిగురు మేఘం" నాటిక మైత్రి కళా నిలయం విజయవాడ వారి "బ్రహ్మ స్వరూపం" నాటిక అనంతరం ప్రత్యేక ప్రదర్శనగా నటీ నట సంక్షేమ సమాఖ్య పాలకొల్లు వారిచే "అనూహ్యం " నాటిక ప్రదర్శింపబడుతుంది. అదే రోజు రాత్రి 10 గంటలకు జరిగే బహుమతి ప్రధానోత్సవ సభలో పాలకొల్లు నియోజకవర్గం వైసీపీ పార్టీ స్థానిక నాయకులు పట్టణ ప్రముఖులు పాల్గొని నాటికల పోటీల విజేతలకు బహుమతులు అందచేస్తారు. ఈ నాటిక పోటీల్లో పాలకొల్లు పరిసర గ్రామాల ప్రజలు కళాకారులు కళాభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని పాలకొల్లు కళాపరిషత్ అధ్యక్షులు కెవి కృష్ణ వర్మ ప్రధాన కార్యదర్శి మానాపురం సత్యనారాయణ గౌరవ అధ్యక్షులు మేడికొండ శ్రీనివాసరావు కోరారు. కార్యదర్శి జక్కంపూడి కుమార్ సహాయ కార్యదర్శులు దాసరి నాని రెడ్డి వాసు ఉపాధ్యక్షులు కె ఎస్ డి ఎస్ వర్మ,విటాకుల రమణ కోశాధికారి కొనిజేటి గుప్తా తదితర కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో నాటిక పోటీల నిర్వహణకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

## పామిడి పట్టణంలో ఘనంగా జనసేన
# పార్టీ జిల్లా అధ్యక్షులు వరుణ్ జన్మదిన వేడుకలు




**ప్రజా జ్యోతి రిపోర్టర్ సుబ్బు పామిడి** పామిడి పట్టణంలో ఉన్నటువంటి ప్రభుత్వ ఆసుపత్రి నందు పామిడి మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు అహుడా చైర్మన్ %జ% వరుణ్ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ వైద్య శిబిరం నందు కేక్ కట్ చేసి రోగులకు, బ్రెడ్లు పండ్లు పంపిణీ చేశారు అవసరం అదే విధంగా ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున జనసైనికులు అంతా కలిసి ఘనంగా నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు వడ్డే రాము, వేణు,షేక్షావలి, కొట్టాల సూరి, ఖాజావలి, నక్కలరామాంజనేయులు, శరత్ బాబు, లాలు స్వామి, సీనప్ప, మధు, సంపత్తు, సాయి, లాయర్ సతీష్ ,కత్రిమల సుబ్బు, సిద్ధ, జి కొట్టాల రామాంజనేయులు, శివరాం, నక్కల నవీన్, రాజు,%జ%.ధనుంజయ, సందీప్ కుమార్, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పాతపట్నంలో సాంకేతిక విద్యా సంస్థలను
# ఏర్పాటు చేయండి: ఎమ్మెల్యే ఎంజీఆర్

- నియోజకవర్గంలో ఐటిఐ, పాలిటెక్నిక్, మహిళా కళాశాలలను ఏర్పాటు చేయాలి
- ఐఐటి లాంటి జాతీయ విద్యా సంస్థ ఏర్పాటుతోనే విద్యా వ్యవస్థ సమగ్ర అభివృద్ధి చెందుతుంది



**పాతపట్నం మార్చి 11, ప్రజా జ్యోతి న్యూస్..** అధ్యక్షా... మా పాతపట్నం నియోజకవర్గంలో సత్తా కలిగిన యువతీ యువకులు ఉన్నప్పటికీ టెక్నికల్ విద్య అందుబాటులో లేకపోవడంతో ఆర్థిక భారంతో సుదూర ప్రాంతాలకు వెళ్ళి చదువుకోలేక మధ్యలో విద్యను వదిలేయడం జరుగుతుంది కాబట్టి మా పాతపట్నం నియోజకవర్గంలో ప్రభుత్వ ఐటిఐ,పాలిటెక్నిక్ కళాశాలలను ఏర్పాటు చేయాలని కోరిన శాసనసభ్యులు మామిడి గోవిందరావు ,ఈరోజు ప్రభుత్వ సాంకేతిక విద్యా వ్యవస్థల ఏర్పాటు,ఆవశ్యకతపై అసెంబ్లీలో మరో సారి గళమెత్తిన ఎమ్మెల్యే మహిళలు చదువుకు అవరోధం లేకుండా ఉండేందుకు మహిళా జూనియర్,డిగ్రీ కళాశాలలను నియోజకవర్గంలో ఏర్పాటు చేయాలని అదేవిధంగా రాష్ట్రంలో చిట్ట చివర ఒడిస్సా రాష్ట్ర సరిహద్దు కలిగిన నియోజకవర్గం కాబట్టి ఐఐటి వంటి జాతీయ విద్యా సంస్థ ఏర్పాటు చేస్తే విద్యా వ్యవస్థ తోపాటు నియోజకవర్గం కూడా అభివృద్ధి చెందుతుందని స్పీకర్ ద్వారా విద్యా శాఖామంత్రిని ప్రత్యేకంగా ఎమ్మెల్యే విన్నవించారు..

## ఎల్ఎన్‌పేటలో యువత పోరు పోస్టర్ ఆవిష్కరణ



**ఎల్.ఎన్.పేట మార్చి 11, ప్రజా జ్యోతి న్యూస్** రేపు శ్రీకాకుళం జరగబోయే వైస్సార్సీపీ ఆధ్వర్యంలో యువత పోరు పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఎల్. ఎన్. పేట మండలం నందు పోస్టర్ ను విడుదల చేస్తున్న పాతపట్నం నియోజకవర్గం మాజీ శాసనసభ్యురాలు రెడ్డి శాంతి

## పేరెడ్డి సురేష్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి



**హిరమండలం మార్చి 11, ప్రజా జ్యోతి న్యూస్.** పాతపట్నం నియోజకవర్గం హిరమండలం మండలం గులుమూరు గ్రామం నకు చెందిన పేరెడ్డి సురేష్ అమ్మగారు కృష్ణవేణమ్మ ఇటీవల కాలంలో మరణించినందున వారి కుటుంబ సభ్యులను కలసి పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపిన పాతపట్నం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి .

## పాతపట్నం విద్యాశాఖ ఆధ్వర్యంలో
# మహిళా ఉద్యోగులకు ఘన సన్మానం





**పాతపట్నం మార్చి 11, ప్రజా జ్యోతి న్యూస్** పాతపట్నం మండల విద్యాశాఖ అధికారి వారి కార్యాలయం పాతపట్నంలో విధులు నిర్వహిస్తున్నటువంటి మహిళ ఉద్యోగస్తులను నేడు ఘనంగా సన్మానం చేసిన మండల విద్యాశాఖ అధికారి గోవిందరావు, సిహెచ్ తిరుమలరావు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నఈ ఆధునిక యుగంలో సాధికారత సాధించే దిశగా అడుగులు వేయాలని చదువుతోనే మహిళా సాధికారత సాధ్యమవుతుందని, అందుకే మగ పిల్లలు, ఆడ పిల్లలు అనే తేడా చూపకుండా పిల్లలు అందరికీ నాణ్యమైన విద్యను అందించేందుకు తల్లులు కృషి చేయాలని విద్యా శాఖ అధికారులు తెలిపారు ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు సిఆర్ఎంటిలు పాల్గొన్నారు..

# కూటమి పాలనలో రాష్ట్రం అధోగతి

- అన్ని వ్యవస్థలు పూర్తిగా నిర్వీర్యం చేసిన కూటమి సర్కార్
- కల్లబొల్లి మాటలు తప్ప అభివృద్ధి, సంక్షేమం శూన్యం
- ప్రజలను నమ్మించి మోసం చేశారు - ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలలో కొరత
- నిరుద్యోగ భృతికి బడ్జెట్‌లో ఎగనామం - ప్రజా వ్యతిరేక పాలనను ప్రశ్నిద్దాం
- నేడు 12 న యువత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం
- వైసిపి కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు, వైసిపి రాష్ట్ర కార్యదర్శి కిల్లి వెంకట సత్యన్నారాయణ




**ఆమదాలవలస , ప్రజాజ్యోతి న్యూస్:** కూటమి అసమర్థ ,నిరంకుశ పాలనతో రాష్ట్రం అధోగతి పాలైందని వైసిపి కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు ,వైసిపి రాష్ట్ర కార్యదర్శి కిల్లి వెంకట సత్యన్నారాయణ అన్నారు. కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణయం వలన ప్రజలందరూ వ్యతిరేకంగా ఉన్నారని,అన్ని వ్యవస్థలు పూర్తిగా నాశనమయ్యాయాన్నారు. ఈ మేరకు శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలసలో కిల్లి సత్తియ్య పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులతో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు , యువతను నమ్మించి మోసం చేసిన కూటమి సర్కార్ తీరుకు నిరసనగా వైకాపా పార్టీ అధినేత ,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నెల 12 బుధవారం నాడు శ్రీకాకుళం కలెక్టరేట్ వద్ద చేపట్టబోయే యువత పోరు కార్యక్రమ పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరందుంపల రామారావు, కిల్లి వెంకట సత్యన్నారాయణ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన కూటమీ ప్రభుత్వం ఇచ్చిన హామీలు గంగలో కలిపేసిందని వెల్లడించారు. 3900 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ఉన్నప్పటికీ కేవలం బడ్జెట్లో 2600 కోట్లు కేటాయించి చేతులు దులుపుకున్నారని వెల్లడించారు. 8000 కోట్లతో రాష్ట్రవ్యాప్తంగా 17 మెడికల్ కళాశాలను గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తే మెడికల్ సీట్లు రద్దు కోసం కేంద్రానికి లేఖల రాసి వైద్య విద్యను నిర్వీర్యం చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రతి నిరుద్యోగి నెలకు 3000 నిరుద్యోగ భృతి అందిస్తామని కల్లబొల్లి మాటల చెప్పి యువత ఓట్లతో అధికారంలోకి వచ్చారని వెల్లడించారు. నిరుద్యోగ భృతి కింద అవసరమైన 7200 కోట్లలో కనీసం ఒక్క రూపాయి కూడా బడ్జెట్లో కేటాయించకపోవడం దారుణమని అన్నారు. 30 వేల కోట్ల రూపాయలతో 3200 మెగావాట్ల థర్మల్ క్రిటికల్ పవర్ ఎలక్ట్రికల్ ప్లాంట్ ను సరుబుజ్జిలి మండలం వెన్నెలవలస ప్రాంతంలో ఏర్పాటు చేస్తామని కూటమి నాయకులు హడావిడి చేస్తున్నారని అన్నారు. పచ్చని పంట పొలాలతో కలకలలాడే 20 గిరిజన ఆదివాసి గ్రామాలు తో పాటు ,పోడు వ్యవసాయం చేసే భూములు మనుగడకే ప్రశ్నార్థకంగా మారుతుందని అన్నారు. పవర్ ప్లాంట్ వల్ల , వంశధార,నాగావళి రిజర్వాయర్లో సాగునీరు అడుగంటి లక్షలాది ఎకరాలసాగు భూమి బీడు భూములుగా మారే ప్రమాదం ఉందని వెల్లడించారు. పర్యావరణ కలుషితంతోపాటు ప్రజల ప్రాణాలకు మనుగడే ప్రశ్నార్థకంగా మారుతున్న పవర్ ప్రాజెక్ట్ వలన ఉపయోగం ఏమిటి అని ప్రశ్నించారు. ప్రాజెక్టు విషయంలో ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్న కూటమి ప్రభుత్వం థర్మల్ పవర్ ప్లాంట్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్ణయాల ను అరికట్టేందుకు ఈనెల 12న జిల్లా కలెక్టరేట్ ఎదుట నిర్వహించ తలపెట్టిన యువ పోరు కార్యక్రమంలో అన్ని వర్గాల యువత మేధావులు యువజన సంఘాల ప్రతినిధులు భారీ ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆమదాలవలస ఎంపీపీ ప్రతినిధి కిల్లి శ్రీరామ మూర్తి , పొందూరు మండల పార్టీ అధ్యక్షులు పప్పల రమేష్ కుమార్ , తదితర వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు వైసిపి ఆవిర్భావ దినోత్సవం

- జెండా ఆవిష్కరణ అనంతరం శ్రీకాకుళంలో యువత పోరు కార్యక్రమం
- మండల పార్టీ కేడర్ హాజరు కావాలి
- కార్యక్రమాలను విజయవంతం చేయాలి
- మండల పార్టీ అధ్యక్షులు పప్పల రమేష్ కుమార్



**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద నేడు బుధవారం ఉదయం 9 గంటలకు వైసిపి ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని పొందూరు మండల పార్టీ అధ్యక్షులు పప్పల రమేష్ కుమార్ తెలిపారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వైఎస్సార్సీపీ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం వైసిపి జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వీటితో పాటు వైకాపా పార్టీ అధినేత , మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న యువత పోరు కార్యక్రమంలో భాగంగా శ్రీకాకుళం కలెక్టరేట్ వద్ద పెద్ద ఎత్తున వైసిపి నాయకులంతా కలిసి యువత పోరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మండల వైసిపి కేడర్ అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభ

– మండల జనసేన అధ్యక్షుడు దూళ్ల సురేష్



**చెరుకుపల్లి (ప్రజా జ్యోతి)** ఈనెల 14వ తారీఖున పిఠాపురంలో జరగబోయే రాష్ట్ర జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ సభ విజయవంతం చేయాలని రేపల్లె నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ మత్తి భాస్కరరావు అన్నారు. చెరుకుపల్లి మండలం జనసేన పార్టీ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో మండల జనసేన అధ్యక్షుడు సురేష్ మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ అధ్యక్షన జరగబోయే 12వ ఆవిర్భావ దినోత్సవ సభకు జనసైనికులు భారీగా తరలిరావాలని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రజలు అందరికీ మంచి జరుగుతుందని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడతారని పార్టీని నమ్ముకున్న ప్రతి ఒక్క కార్యకర్తకు అండగా ఉంటారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## సింపోసియం పోటీలలో విజేతలకు బహుమతుల ప్రదానం




**పాతపట్నం మార్చి 11, ప్రజా జ్యోతి న్యూస్..** జాతీయ వైజ్ఞానిక దినోత్సవం 2025 ముగింపు ఉత్సవాల్లో భాగంగా జిల్లాస్థాయిలో జరిగిన సింపోసియం పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రొంపి వలస విద్యార్థులు రేగేటి అభినయ్,కొత్తపల్లి మిన్నారావు జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారు. వీరికి ఫుడ్ కమిషన్ మెంబర్ కాంతారావు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎస్ తిరుమల్ చైతన్య సర్టిఫికెట్ తో పాటు బహుమతులను ప్రధానం చేశారు ఈ విద్యార్థులు రాష్ట్రస్థాయి కి ఎంపికయ్యారు. వీరికి గైడ్ టీచరుగా జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు పి.స్వాతి వ్యవహరించారు వీరికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.కుమారస్వామి, ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియజేశారు..

# విలేకరిపై అనుచితంగా ప్రవర్తించిన గ్రావెల్ మాఫియాపై చర్యలు తీసుకోండి

– శంఖవరం మండలం తహశీల్దార్‌కు పాత్రికేయులు పిర్యాదు



**శంఖవరం మండలం ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్** గత వైసిపి పాలనలో సహజ వనరులన్నీ దోపిడి మయంగా మారిపోయి, అడ్డు వచ్చిన వారందరినీ భయభ్రాంతులకు గురిచేయడమే వారి విధిగా ఉండడంతోనే ప్రజలు విసిగి, వేసారి కూటమి ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టగానే ప్రజలు ఎన్నో ఆశలతో సంక్షేమ పాలన అందిస్తారనే ఆకాంక్షతో ఎదురుచూస్తుండగా, కూటమి నేతలకు వైసిపి రక్తం ఎక్కిందో లేక వారి గాలి వీరికి సోకిందో ఏమోగాని, యధా రాజా... తదా ప్రజా... అన్న రీతిలోనే వీరి పాలన, దోపిడి అంతా యధా తధంగానే ఉందనడంలో ఎటువంటి సందేహం లేదు. ఎందుకంటే ఎవ్వరైనా ప్రశ్నిస్తే... వారి హయాంలో మీరు ఏమి చేసారు, ఇప్పుడు మేము చేస్తేనే తప్పా అనే రీతిలో కూటమి నేతలు తిరిగి ప్రశ్నించే స్థాయికి వచ్చారు. దీనికి ఉదాహరణే ఈ నెల 5వ తేదిన అన్నవరం, మండపం గ్రామాల సరిహద్దులో మట్టి మాఫియాకు చెందిన బండారు సురేష్ అనే వ్యక్తి ఒక పత్రిక మరియు ఛానల్ విలేకరిపై ప్రవర్తించిన తీరు దీనికి అద్దం పడుతుంది. అన్నవరంలో మట్టి, గ్రావెల్ మాఫియా చెలరేగి పోతుందనడంలో ఇటీవల చోటు చేసుకున్న ఘటనలేనిదర్శనంగా చెప్పుకోవచ్చు. ఎందుకంటే గడిచిన నెలలో మట్టి మాఫియా అన్నవరంలో ముస్లింలకు చెందిన స్మశాన భూమిలో మట్టి తవ్వేయడంతో పలు కళేబరాలు సైతం మట్టితోపాటు బయటపడడంతో తీవ్ర వివాదం చోటుచేసుకుంది. దీనితో ముస్లిం సంఘాలు తీవ్ర ఆందోళన, నిరసన తెలిపాయి. ఇది మరువక ముందే టిడిపికు చెందిన బండారు సురేష్ అనే వ్యక్తి అన్నవరంలో ఇష్టారాజ్యంగా ప్రభుత్వ భూముల్లోనూ, పుష్కర, పోలవరం కాల్వల మట్టిని రాత్రి వేళ్ళలో తరలిస్తుండడంతో అన్నవరంకు చెందిన విలేకరి మామిడి శ్రీనివాస్ తన ఛానల్ లో ప్రసారం చేసేందుకు మట్టి దోపిడిని చిత్రీకరిస్తుండగా బండారు సురేష్ నోటి దురుసుగా మాట్లాడుతూ, చిత్రీకరించేందుకు వీలులేని విధంగా ప్రైవేటు పార్టులను చూపిస్తూ సదరు విలేకరి శ్రీనివాస్ ను బెదిరింపులకు గురిచేసాడు. ఇదంతా కూడా సోషల్ మీడియాలో చాలా విస్తారంగా వైరల్ అయ్యింది. అనంతరం బాధిత విలేకరి శ్రీనివాస్ తనకు జరిగిన అవమానకర, అమానవీయ ఘటన పై అన్నవరం పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయుగా, సెక్షన్ 126/2, 115/2, 351/2 లతో కేసు నమోదు చేసారు. అలాగే ఘటన ప్రాంతంలోని ఒక జెసిబి, ఒక టిప్పర్ ను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు. బాధిత విలేకరికి మద్దతుగా మంగళవారం ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు బోట్ల లోవరాజు, ది శంఖవరం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కేలంగి హరినాథ్ ఆధ్వర్యంలో శంఖవరం మండలం పాత్రికేయులు బాధిత విలేకరి శ్రీనివాస్ తో కలిసి మట్టి మాఫియాకు చెందిన బండారు సురేష్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ శంఖవరం తహశీల్దార్ తాతారావుకు పిర్యాదు పత్రం అందించారు. కార్యక్రమంలో పాత్రికేయులు యు వెంకటరమణ, రేలంగి దొరబాబు, బైరా రామారావు, నక్కా శ్రీనివాసరావు, పర్వత రామకృష్ణ, దూది సూర్య, సకిరెడ్డి గోవిందు, దాసరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఈ 20లోగా ఐగాట్ కర్మయోగి కోర్సులను పూర్తి

### స్వీయ అభ్యసనంతో సమర్థవంతంగా విధుల నిర్వహణ అధికారులకు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచన

విజయవాడ,మార్చి11(ప్రజాజ్యోతి): ఆధునికతకు, ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వ ఉద్యోగులు సమర్థవంతంగా సేవలందించాలన్నా.. భవిష్యత్తు కార్యాచరణకు సర్వసన్నద్ధంగా ఉండాలన్నా నిరంతర అభ్యసన అవసరమని.. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వ సిబ్బంది వ్యవహారాలు, శిక్షణ శాఖ కర్మయోగి భారత్ ద్వారా అందించే ఆన్‌లైన్ కోర్సులను ఈ నెల 20వ తేదీలోగా పూర్తిచేసి, సర్టిఫికెట్లు పొందాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులు, సిబ్బందికి సూచించారు. మంగళవారం కలెక్టరేట్ నుంచి కలెక్టర్ లక్ష్మీశ.. ఏపీఎస్డీపీఎస్ సీనియర్ సలహాదారు ఎం.వెంకటేశ్వరస్వామితో కలిసి ఐగాట్ కర్మయోగి కోర్సులపై వివిధ శాఖల అధికారులతో వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తాను కూడా ఇటీవల మూడు కోర్సులను పూర్తిచేయడం జరిగిందని.. జిల్లా పరిధిలోని అన్ని శాఖల ఉద్యోగులు, సిబ్బంది ఈ కోర్సులను పూర్తిచేయాలన్నారు.మొబైల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని కూడా ఈ కోర్సులు పూర్తిచేయొచ్చని తెలిపారు. ఓ ప్రభుత్వ ఉద్యోగి కర్మచారి నుంచి కర్మయోగిగా మారి సమర్థవంతంగా విధులు నిర్వర్తించేందుకు వీలుకల్పించే ఆన్‌లైన్ స్వీయ అభ్యసన సర్టిఫికెట్ కోర్సుల వివరాలను వెంకటేశ్వరస్వామి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఈ మూడు కోర్సులను 90 నిమిషాల వ్యవధిలో చాలా తేలిగ్గా పూర్తిచేయడం ద్వారా కర్మ పాయింట్లు సాధించవచ్చని, ఉత్తమ ప్రతిభ చూపిన కర్మచారిలకు రాష్ట్ర ప్రభుత్వం బ్యా÷-జడెట్స్, రివార్డులు, సర్టిఫికేట్లతో పాటు గౌరవ ముఖ్యమంత్రి చేతుల మీదుగా నగదు బహుమతి కూడా ఉంటుందని వివరించారు. ఏపీఎస్డీపీఎస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అలపర్తి వెంకటేశ్వరరావు మార్గనిర్దేశకత్వరతో కోర్సుల పూర్తికి ఉద్యోగులకు సహాయసహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు.

## పత్రికలకు ప్రకటనల్లో నిధుల దుర్వినియోగం

### అక్రమ చెల్లింపులపై విచారణకు మంత్రి పార్థసారథి హామీ

అమరావతి,మార్చి11(ప్రజాజ్యోతి): గత ఐదేళ్లలో ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేశారని తెదేపా ఎమ్మెల్సీ అశోక్‌బాబు ఆరోపించారు. సాక్షి పత్రికకు రూ.400 కోట్లు ప్రకటనల రూపంలో అప్పనంగా చెల్లించారని చెప్పారు. వార్తా పత్రికల్లో ప్రభుత్వ ప్రకటనలపై ఏపీ




శాసన మండలిలో ఛైర్మన్ మోషేనురాజు ప్రశ్నోత్తరాలు చేపట్టారు. తెదేపా ఎమ్మెల్సీ అశోక్‌బాబు మాట్లాడుతూ దీనిపై విచారణకు సభాసంఘం వేయాలని మండలి ఛైర్మన్‌ను ఆయన కోరారు. అనంతరం మంత్రి పార్థసారథి మాట్లాడుతూ ఆ పత్రిక కొనుగోలు కోసం గత ప్రభుత్వం వాలంటీర్లకు రూ.200 చొప్పున చెల్లించిందని చెప్పారు. అక్రమంగా జరిగిన ఈ చెల్లింపులపై విచారణ చేపడతామని.. సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని మంత్రి స్పష్టం చేశారు. మరోవైపు వరద బాధితులకు ఆర్థిక సాయంపై మండలిలో చర్చ జరిగింది. ప్రభుత్వానికి వైకాపా అధ్యక్షుడు జగన్ రూ.కోటి విరాళం ఇచ్చారని ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ పేర్కొనగా.. మంత్రి పార్థసారథి స్పందించారు. జగన్ ప్రభుత్వానికి విరాళం ఇవ్వలేదని తెలిపారు. దీనిపై విచారణకు కమిటీ వేసేందుకు సిద్ధమని హోంమంత్రి అనిత ప్రకటించారు.

## రెండు బైక్‌లను ఢీకొన్న కర్నాటక బస్సు

### ఐదుగురు వ్యక్తుల దుర్మరణం

కర్నూలు,మార్చి11(ప్రజాజ్యోతి): కర్నూలు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆదోని మండలం జాలిమంచి వద్ద కర్ణాటక ఆర్టీసీ బస్సు అదుపుతప్పి రెండు బైక్‌లను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఐదుగురు మృతిచెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కుప్పగళ్ గ్రామానికి చెందిన వీరన్న (25), ఆదిలక్ష్మి (20) ద్విచక్రవాహనంపై వస్తున్నారు. వీరి వెనుక కర్ణాటకకు చెందిన దేవరాజు, నాగరత్న, హేమాద్రి మరో బైక్‌పై వెళ్తున్నారు. ఈ రెండు ద్విచక్రవాహనాలను కర్ణాటక ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వీరన్న, ఆదిలక్ష్మి, దేవరాజు, నాగరత్న అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్ర గాయాలతో ఉన్న హేమాద్రిని ఆదోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ చనిపోయాడు. సంఘటన స్థలాన్ని ఆదోని డీఎస్పీ పరిశీలించారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు తెలిపారు. ప్రమాదవార్త తెలిసిన వెంటనే మంత్రి ఫరూక్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## అగ్నిప్రమాదాల నివారణకు పెద్దపీట

### అసెంబ్లీలో బిల్లు ప్రవేశ పెట్టిన మంత్రి గొట్టిపాటి

అమరావతి,మార్చి11(ప్రజాజ్యోతి): ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో పట్టణీకరణ, బహుళ అంతస్తుల నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయని ఎపి మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. లిఫ్టులు, ఎస్కలేటర్ల బిల్లు 2025ను అసెంబ్లీలో గొట్టిపాటి రవి ప్రవేశ పెట్టారు. అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు ప్రజల భద్రత చాలా కీలకమని అన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో భాగంగా ఇప్పటికే కేంద్రం బిల్లు తీసుకొచ్చిందని అన్నారు. 15 రాష్ట్రాలు ఇప్పటికే లిఫ్టులు, ఎస్కలేటర్ల చట్టం అమలు చేస్తున్నాయని తెలిపారు. పూర్తి అధ్యయనం తర్వాత ఈ బిల్లును చట్టసభలో ప్రవేశ పెడతామని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు.

## టిటిడి పరకామణిలో చేతివాటం

### ఉద్యోగి సస్పెన్షన్

తిరుపతి,మార్చి11(ప్రజాజ్యోతి): విరాళాలుగా భక్తులు ఇస్తున్న కానుకలను టీటీడీలో పని చేస్తున్న కొంతమంది ఉద్యోగులు పక్కదారి పట్టిస్తున్నారు. దీంతో టీటీడీకి చెడ్డపేరు వస్తోంది. తాజాగా చెన్నైలో టీటీడీ ఉద్యోగి చేతివాటం ప్రదర్శించాడు. టీటీడీకి చెందిన ఆలయ



పరకామణిలో జరిగిన చోరీ ఇప్పుడు కలకలం సృష్టిస్తోంది. ఏకంగా శ్రీవారి హుండీలోనే దొంగతనానికి సదరు ఉద్యోగి పాల్పడ్డాడు. శ్రీవారికి భక్తులు సమర్పించిన హుండీ కానుకల్లో టీటీడీ సీనియర్ ఉద్యోగి కృష్ణకుమార్ చేతివాటం చూపించాడు. విదేశీ కరెన్సీ రూపంలో స్వామివారికి భక్తులు కానుకలు అందజేశారు. ఇందులో సదరు ఉద్యోగి భారీగా అవినీతికి పాల్పడినట్లు తెలుస్తోంది. ఆ కరెన్సీ లెక్కపెడుతుండగా భారీగా అవకతవకలకు పాల్పడినట్లు గుర్తించారు. కరెన్సీ లెక్కింపులో భారీగా తేడాలు ఉన్నట్లు ఆలయ అధికారులు గుర్తించారు. ఘటన బయటకు రావడంతో దొంగతనానికి సంబంధించి టీటీడీ ఈవో శ్యామలరావుకు కమిటీ నివేదిక సమర్పించింది. టీటీడీ ఈవో ఆదేశాల మేరకు కృష్ణకుమార్‌పై సస్పెన్షన్ వేటు వేశారు. ఇటీవల శ్రీవారి దర్శన బ్లాక్ టికెట్ల దందా గుట్టురట్టయిన విషయం తెలిసిందే. ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లు బ్లాక్‌లో అమ్ముతుండగా పోలీసులు పట్టుకున్నారు. టీటీడీ ఆస్తులను భద్రంగా ఉంచాలని శ్రీవారి భక్తులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# ఆడుదాం ఆంధ్రాపై ఏసిబి విచారణ

### నివేదిక వచ్చాక బాధ్యులపై చర్యలు

అమరావతి,మార్చి11(ప్రజాజ్యోతి): వైసీపీ హయాంలో నిర్వహించినటువంటి ఆడుదాం ఆంధ్రాపై విచారణకు ఏపీ ప్రభుత్వం ఏసిబి విచారణకు ఏపీ సర్కార్ ఆదేశించింది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో జరిగిన అవకతవకలు, ఆరోపణలన్నింటిపై కూడా సమగ్ర విచారణ జరుగబోతోంది. ఏపీలో ఎన్నికలకు ముందు యువ ఓటర్లను టార్గెట్ చేస్తూ ఆడుదాం ఆంధ్రా అనే కార్యక్రమాన్ని వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చింది. ఈ కార్యక్రమం కింద దాదాపు రూ.119 కోట్లలో 45 రోజుల్లోనే ఖర్చు చేశారు. దీనికి సంబంధించి సోమవారం శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు ప్రశ్నించగా.. దానికి క్రీడాశాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమాధానం ఇచ్చారు. కేవలం 45 రోజుల్లో రూ.119 కోట్లు ఖర్చు చేశారని తెలిపారు. కేవలం రూ.119 కోట్లే కాదు అంతకుమించి దీంతో కుంభకోణం జరిగిందని సభ్యులు అభిప్రాయం వ్యక్తం చేశారు. దాదాపు రూ.400 కోట్లకు పైగా కుంభకోణం జరిగిందని, కేవలం రూ.119 కోట్లకు సంబంధించి ఆడుదాం ఆంధ్ర ఖర్చు మాత్రమే కాదు జిల్లా ఫండ్స్ కూడా దీనికి పూర్తి స్థాయిలో ఖర్చు చేశారనే అనుమానాలను వ్యక్తం చేశారు. ఈ స్కామ్‌పై సమగ్రమైన విచారణ జరపించాలని ఎమ్మెల్యేలు గౌతు శిరీష, భూమా అఖిలప్రియ కోరారు. ÷ఖనిపై వెంటనే స్పందించిన సర్కార్ ఆడుదాం ఆంధ్రాలో అవకతవకలపై విచారణకు ఆదేశిస్తూ నిర్ణయం తీసుకుంది. ఏసీబీ విచారణ చేసి ఆడుదాం ఆంధ్రాలో జరిగిన అవకతవకలపై చర్యలు తీసుకునేలా సిఫారసు చేస్తారని సమాచారం. ఆడుదాం ఆంధ్రాలో అనే కార్యక్రమం పెట్టి భారీ ఎత్తు ఖర్చుల చేశారని, అంతే కాకుండా క్రీడాకారులను అపహాస్యం చేశారని, ఎన్నికలకు ముందు యువతను ప్రలోభపెట్టే విధంగా ఈ క్రీడా సంబరం నిర్వహించారని ఆరోపణలు వచ్చాయి. అంతేకాకుండా ముగింపు కార్యక్రమానికి రెండు కోట్లు కేటాయించి.. తర్వాత ఆఖరి నిమిషానికి మరో మూడు కోట్లు పెంచినప్పటికీ కూడా ముఖ్యమంత్రి ఆ కార్యక్రమానికి హాజరుకాలేదని తెలుస్తోంది. వ్యవహారంలో కేవలం 45 రోజుల్లో విలువైన ప్రజాధనాన్ని పూర్తి స్థాయిలో దుర్వినియోగం చేశారని అనే అనుమానాలను శాసనసభలో సభ్యులు వ్యక్తం చేశారు. దీనిపై పూర్తి స్థాయి విచారణకు మంత్రి కూడా సన్నద్ధమైనట్లు తెలుస్తోంది. ఆడుదాం ఆంధ్రాలో భారీ ఎత్తున ఖర్చు చేశారని, కిట్ల రూపంలో నాశిరకమైన సరుకులను కొనుగోలు చేసి కమిషన్లు కొల్లగొట్టారనే అనుమానాలు ఉన్నాయి. అప్పట్లో మంత్రిగా పనిచేసిన రోజాపై కూడా అనేక అభియోగాలు నమోదు అయ్యాయి. ఈ క్రమంలో మొత్తం వ్యవహారంపై పూర్తిస్థాయిలో ఏసీబీ విచారణ జరిపించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఏసీబీ రిపోర్టు వచ్చాక బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది.

## పోలవరం ఎత్తును తగ్గించరాదు

### ఎత్తు తగ్గిస్తే స్టోరేజీ కెపాసిటీ తగ్గుతుంది

### లోక్‌సభలో ఎంపి గురుమూర్తి ప్రస్తావన

న్యూఢిల్లీ,మార్చి11(ప్రజాజ్యోతి): పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గింపు, బడ్జెట్ లో పోలవరంకు కేటాయించిన నిధులు, పెరిగిన పోలవరం ప్రాజెక్టు ఖర్చు, విద్యారంగం తదితర అంశాలపై వైఎస్సార్‌సీపీ తన గళం



వినిపించింది.
ఉభయ సభల్లోనూ వైఎస్సార్‌సీపీ ఎంపీలు కొన్ని కీలకాంశాలు లేవనెత్తారు. మంగళవారం పార్లమెంట్ సమావేశాల్లో ఎంపీ గురుమూర్తి.. లోక్‌సభలో మాట్లాడుతూ.. 'పోలవరం ఎత్తును 45.72 మీటర్ల నుంచి 41.15 మీటర్లకు తగ్గించారు. పోలవరం ఎత్తు తగ్గించడం వల్ల స్టోరేజ్ కెపాసిటీ 194 నుంచి కేవలం 115 టీఎంసీలకే పరిమితమవుతుంది. దీనివల్ల సాగునీరు, తాగు నీటికి , విద్యుత్తు ఉత్పత్తి పైన తీవ్ర ప్రభావం పడుతుంది. ఒరిజినల్ పోలవరం డ్యాం ఎత్తు ప్రకారమే నిర్మించాలన్నారు. ఇటీవలబడ్జెట్‌లో పోలవరంకు అరకొరగా రూ. 5936 కోట్లు మాత్రమే కేటాయించారు. పెరిగిన పోలవరం ఖర్చును ఎవరు భరిస్తారు?, పోలవరం సిఈఓ ఆఫీస్ ను ఏపీకి తరలించాలి. ఏపీలో 17 కొత్త మెడికల్ కాలేజీల ఏర్పాటుకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అనుమతులు తీసుకుంది. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం లేఖతో కడప మెడికల్ కాలేజీ పర్మిషన్ ను ఉపసంహరించారు. మౌలిక వసతులు లేవనే రాష్ట్ర ప్రభుత్వం లేఖతో ..మెడికల్ కాలేజీలకు పర్మిషన్ వెనక్కి తీసుకోవడం చరిత్రలో ఇదే తొలిసారి. 17 మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయకూడదు. వైజాగ్ స్టీల్ ఎ÷-లాంట్ ను ప్రైవేటీకరణ చేస్తారా లేదన్న అంశంపై కేంద్రం స్పష్టత ఇవ్వాలి. వైజాగ్ స్టీల్ ఎ÷-లాంట్ కు సొంత గనులు ఇస్తారా లేదో చెప్పాలి. దుగ్గరాజపట్నం పోర్టు, కడప స్టీల్ ఎ÷-లాంట్ ఏర్పాటు చేయాలి. విభజన చట్టం ప్రకారం ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలి. ఇప్పటివరకు ఈ హామీని నిలుపుకోకపోవడం ప్రజలను మోసం చేయడమే. అమరావతికి ఇచ్చే 15000 కోట్ల రూపాయలను ఎవరు చెల్లిస్తారు?, అమరావతి అప్పులను ఎవరు చెల్లిస్తారనేది స్పష్టం చేయాలని ఎంపీ గురుమూర్తి డిమాండ్ చేశారు. ÷ూజ్యసభలో విద్యాశాఖ పద్దులపై వైఎస్సార్‌సీపీ ఎంపీ గొల్ల బాబురావు మాట్లాడుతూ.. ' వైఎస్ జగన్ హయాంలో ఏపీలో విద్యారంగం అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. విద్యా దీవెన, విద్యా వసతి దీవెన కింద రూ. 73 వేల కోట్లు రూపాయిలు విద్యార్థుల కోసం ఖర్చు చేశారు. 45 వేల ప్రభుత్వ పాఠశాలలను నందనవనంగా తీర్చిదిద్దారు. దీన్ని చూసి ఇతర రాష్ట్రాలు కూడా అమలు చేశాయి. కాలేజీ విద్యను బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది కాలేజీలో కేవలం డిగ్రీలు ఇచ్చే సంస్థలుగా మారిపోయాయి. ఎలాంటి నైపుణ్యాలు లేకుండా విద్యార్థులు బయటకు వస్తున్నారు' అని ఎంపీ గొల్ల బాబురావు స్పష్టం చేశారు.

## జగన్ పాలనలో వ్యవసాయానికి పెద్దపీట

### రైతులను అన్ని విధాలా ఆదుకున్నాం

### మండలిలో వ్యవసాయపై చర్చలో బొత్స, వరుదు కళ్యాణి

అమరావతి,మార్చి11(ప్రజాజ్యోతి): గతంలో మా ప్రభుత్వంలో అనుసరించిన వ్యవసాయ విధానాలను నీతి ఆయోగ్ కూడా ప్రశంసించిందని మండలిలో విపక్ష నేత బొత్స సత్యనారాయణ అన్నారు. విపత్తు వస్తే సీజన్ ముగిసేలోపు పరిహారం అందించామన్నారు. విత్తనాలు, ఎరువులు రైతుల వద్దకే తీసుకెళ్లి అందించాం.. మేం రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు మేలు చేశాం.. వైసీపీ అధికారంలోకి వచ్చే నాటికి సివిల్ సప్లై డిపా÷-టం÷-మెంట్ చెల్లించాల్సిన బకాయిలు 5286 కోట్ల రూపాయలు అని మాజీ మంత్రి బొత్స అన్నారు. శాసనమండలిలో వ్యవసాయ సంక్షోభంపై జరిగిన స్వల్పకాలిక చర్చలో శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ.. రాష్ట్రంలో 60 శాతానికి పైగా ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు.. గత ప్రభుత్వంలో రైతులను సకాలంలో ఆదుకున్నాం అని అన్నారు. ఇక, వైసీపీ కార్యకర్తలు ఆత్మహత్య చేసుకుంటే రైతుల పేరుతో డబ్బులు తీసుకున్నారనడం కరెక్ట్ కాదు అని ఎమ్మెల్సీ బొత్స. ఇలా మాట్లాడటం రైతులను అవమానపరచడమే.. అధికారుల దగ్గర ఆత్మహత్యలు చేసుకున్న రైతుల లెక్కలు ఉన్నాయి.. మీ హయంలో పెండింగ్ లో ఉన్న చెల్లింపులు కూడా మేం వచ్చాక చేశాం.. ఆ లెక్కలు కూడా మా దగ్గర ఉన్నాయని ఆయన చెప్పుకొచ్చారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా రైతులకు మేలు జరగాలి అని బొత్స సత్యనారాయణ తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి కూటమి ప్రభుత్వం రైతులకు ఇస్తానన్న రూ. 20 వేలు ఇవ్వకుండా ఇప్పుడు మాట మార్చడంపై వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి తీవ్రంగా తప్పుబట్టారు. రైతులకు పెట్టుబడి సాయం రూ. 20 వేలు ఇస్తామని చెప్పి.. ఇప్పుడు కేంద్రం ఇచ్చే నిధులతో కలిపే అనడం కచ్చితంగా రైతును మోసం చేయడమేని వరుదు కళ్యాణి ఆక్షేపించారు. మంత్రి



అచ్చెన్నాయుడి వ్యాఖ్యలు తీవ్ర నిరాశను కల్గించాయి. పెట్టుబడి సాయం రూ. 20 వేలు ఇస్తామని మేనిఫెస్టోలో పెట్టారు. ఇప్పుడు కేంద్ర సాయంతో కలిపి రూ. 20 వేలు అంటున్నారు. మండలి సాక్షిగా రైతుకు వెన్నుపోటు పొడిచారు. ఈ ప్రభుత్వం రైతులను మోసం చేసింది. అన్నమో రామచంద్రా అనే పరిస్థితిని రైతుకు తీసుకొచ్చారు. జగన్ మోహన్ రెడ్డి పాలనలో వ్యవసాయం పండుగలా సాగిందన్నారు. కూటమి పాలనలో సాగు విస్తీర్ణం తగ్గిపోయింది. గత ప్రభుత్వం పాలనలో నాణ్యమైన విత్తనాలు అందించారు. కూటమి పాలనలో నాణ్యమైన విత్తనాలే దొరకలేదు. పంటలకు గిట్టుబాటు ధర లేదు. కరువు సాయం లేదు.. క్రాప్ ఇన్సూరెన్స్ లేదు. మిర్చికి గతంలో రూ. 21 వేలకు పైగా మద్దతు ధర ఉంది. వైఎస్ జగన్ మిర్చి యార్డ్ ను సందర్శించే వరకూ ఈ ప్రభుత్వంలో కదిలిక రాలేదు. కూటమి ప్రభుత్వం చేసే సమీక్షలు రైతుకి మేలు చేయడానికా?.. కాలక్షేపానికా?' అని ప్రశ్నించారు. రూ. 8కి టమోటా కొంటామని చెప్పారు.. ఇప్పటివరకూ ఒక్క కిలో టమోటా అయినా ప్రభుత్వం కొనుగోలు చేసిందా? అని నిలదీశారు.

## అంగన్‌వాడీలను మోసం చేసిన ప్రభుత్వం

### సమస్యలపై నిలదీస్తే అణచివేస్తారా? మీడియా సమావేశంలో మండిపడ్డ షర్మిల

విజయవాడ,మార్చి11(ప్రజాజ్యోతి): అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్‌వాడీలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం ఇప్పుడు వారికి తీరని అన్యాయం చేస్తోందని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా ఆరోపించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆమె విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ.. మాట తప్పి మోసం చేయడం అంటే ఇదేనని.. తమ గోడు వినిపించాలనుకున్న అంగన్‌వాడీలను ఎక్కడికక్కడ నిర్బంధించడం నిరంకుశత్వానికి నిదర్శనమన్నారు. వారి గొంతు నొక్కి, ఆందోళలను అణిచివేయడం కూటమి ప్రభుత్వ నియంత చేష్టలకు పరాకాష్ట అని అన్నారు. అంగన్‌వాడీల డిమాండ్లు పూర్తిగా న్యాయబద్ధమైనవని.. వెంటనే వారిని పిలిచి ప్రభుత్వం చర్చలు జరపాలని షర్మిల డిమాండ్ చేశారు. ఒగన్‌వాడీలకు నెలకు గౌరవ వేతనం రూ. 26వేలు ఇవ్వాలని, తక్షణం గ్రాట్యూటి చెల్లింపు హామీని అమలు చేయాలని, మినీ అంగన్‌వాడీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా పరిగణించాలని, హెల్పర్ల పదోన్నతిపై నిర్దిష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని.. విధి నిర్వహణలో అంగన్‌వాడీలు మరణిస్తే వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగంతో పాటు మట్టి ఖర్చుల కింద రూ. 20 వేలు ఇవ్వాలన్నారు. వీటితో పాటు ఇతర 12 డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని, ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లోనే దీనిపై ప్రకటన చేయాలని.. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని వైఎస్ షర్మిల అన్నారు.

## టిటిడి అన్నప్రసాద ట్రస్ట్‌కు భారీ స్పందన

### 2200 కోట్లు దాటిన విరాళాల మొత్తం

తిరుమల,మార్చి11(ప్రజాజ్యోతి): తిరుమల తిరుపతి దేవస్థానం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోన్న ఎస్వీ అన్నప్రసాద ట్రస్ట్‌కు విరాళాలు రూ.2,200 కోట్లు దాటాయని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. 1985లో తిరుమలలో అన్నదాన పథకాన్ని నాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ప్రారంభించారు. 2014లో శ్రీవేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్ట్‌గా తితిదే పేరు మార్చింది. నాడు 2వేల మందితో ప్రారంభమై .. ప్రస్తుతం రోజుకు లక్ష మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ చేసే స్థాయికి ట్రస్ట్ అభివృద్ధి చెందింది.
ఎస్వీ అన్న ప్రసాదం ట్రస్ట్‌కు దాదాపు 9.7లక్షల మంది దాతలు ఉన్నారు. వీరిలో రూ.కోటి.. అంతకంటే ఎక్కువ మొత్తం విరాళాలు ఇచ్చిన దాతల సంఖ్య 139. తిరుమలలో ఒక్క రోజు అన్నప్రసాద వితరణకు అయ్యే ఖర్చు రూ.44 లక్షలు. కాగా.. ఇప్పటి వరకు 249 మంది దాతలు రూ.44లక్షల చొప్పున విరాళం అందజేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తిరుమలలో అన్న ప్రసాదంపై తితిదే ప్రత్యేక దృష్టి సారించింది. భక్తులకు మరింత రుచిగా, శుచిగా అన్న ప్రసాదం వితరణ చేస్తున్నాం. భోజనం మెనూలో వడలను కూడా వడ్డిస్తున్నారు. తితిదే అందిస్తోన్న అన్నప్రసాదంపై భక్తులు కూడా సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు అని బీఆర్ నాయుడు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్టు చేశారు.

## సంక్షేమ పథకాలతో సొంత ప్రచారం

### బెల్టులు, స్కూలు బ్యాగులపైనా జగన్ బొమ్మలు అసెంబ్లీలో లోకేశ్ వెల్లడి

అమరావతి,మార్చి11(ప్రజాజ్యోతి): సంక్షేమ పథకాలను మాజీ సీఎం జగన్ సొంత ప్రచారానికి వినియోగించుకున్నారని మంత్రి నారా లోకేశ్ ధ్వజమెత్తారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా సభలో లోకేశ్ మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అందించే పాఠ్య పుస్తకాలు, బెల్టులు, స్కూల్ బ్యాగులు.. ఇలా అన్నింటిపైనా జగన్ ఫొటోలు ప్రచురించారని మండిపడ్డారు. జగన్, వైకాపాపై లోకేశ్ వ్యాంగ్యాస్త్రాలు సంధించి.. సభలో నవ్వులు పూయించారు. గత ఐదేళ్లలో 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు దూరమయ్యారని మంత్రి లోకేశ్ తెలిపారు. రాష్ట్రంలో 100 మంది కంటే తక్కువగా ఉన్న పాఠశాలల సంఖ్య 550 కంటే ఎక్కువగా ఉందన్నారు. అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ..గత ప్రభుత్వం చేతకానితనం కారణంగా పిల్లలు ప్రభుత్వ పాఠశాలలకు దూరమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఐదేళ్లలో పదో తరగతి ఉత్తీర్ణతలో రాష్ట్రం 2 నుంచి 14వ స్థానానికి పడిపోయిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే డ్రాపవుట్‌లపై దృష్టి సారించిందని లోకేశ్ చెప్పారు. గత ప్రభుత్వం 1000 పాఠశాలల్లో సీబీఎస్ఈ విధానాన్ని ప్రవేశపెడుతున్నట్లు ఆడంబరంగా చెప్పింది. కానీ, అందుకు తగినట్లు పాఠశాలలు, ఉపాధ్యాయులను మాత్రం సిద్ధం చేయలేదు. సరైన కార్యాచరణ లేకుండా సీబీఎస్ఈ విధానాన్ని తీసుకురావడంతో అనుత్తీర్ణత శాతం పెరిగింది. అదే తీరుతో అనాలోచిత నిర్ణయంతో ఐటీ సిలబస్ ప్రవేశపెట్టారు. ఐబీ సిలబస్‌పై అధ్యయనం కోసమే రూ.5 కోట్లు ఖర్చు పెట్టారని లోకేశ్ పేర్కొన్నారు.

## నటుడు పోసానికి భారీ ఊరట

### బెయిల్ మంజూరు చేసిన కర్నూలు కోర్టు

కర్నూలు,మార్చి11(ప్రజాజ్యోతి): నటుడు పోసాని కృష్ణ మురళికి భారీ ఊరట లభించింది. కర్నూలు జే ఎఫ్ సీఎం కోర్టు మేజిస్ట్రేట్ పోసాని కృష్ణ



మురళికి బెయిల్ మంజూరు చేశారు. మంగళవారం ఆయనకు బెయిల్ మంజూరు చేశారు. టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు నాయుడు, ఆయన కుమారుడు నారా లోకేష్, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌లను దూషించిన కేసులో పోసాని అరెస్ట్ అయిన సంగతి తెలిసిందే. 2024, నవంబర్ 14వ తేదీన ఉమ్మడి కర్నూలు జిల్లాలోని ఆదోని త్రీ టౌన్‌లో పోలీస్ స్టేషన్‌లో పోసానిపై జనసేన నేత రేణు వర్మ ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ఆయన పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ క్రమంలో మార్చి 5వ తేదీ నుంచి పోసాని కర్నూలు జైలులో ఉన్నారు. సోమవారం పోసాని కస్టడీ పిటిషన్ ను మేజిస్ట్రేట్ డిస్మిస్ చేసింది. తాజాగా బెయిల్ మంజూరు చేసింది. . బెయిల్ పిటిషన్ పై సుదీర్ఘ వాదనల తరువాత నిన్న తీర్పు రిజర్వు చేసింది మేజిస్ట్రేట్. మరోవైపు ప్రభుత్వ న్యాయవాదులు బెయిల్ పిటిషన్ ను వ్యతిరేకించారు. పోసానిని మరింత విచారించాల్సి ఉందని, దూషణల వెనుక ఎవరు ఉన్నారో తేలాల్సి ఉందని, కస్టడీకి ఇవ్వాలని పోలీసులు పిటిషన్ వేశారు. సుదీర్ఘ విచారణ అనంతరం మేజిస్ట్రేట్ నిన్ననే కస్టడీ పిటిషన్ డిస్మిస్ చేసింది.

## లిఫ్ట్ ప్రమాదంలో కమాండెంట్ తోట గంగారాం మృతి

### లిఫ్ట్ రాకముందే తెరుచుకున్న డోర్ మూడో అంతస్తు నుంచి కిందపడి మృతి

హైదరాబాద్,మార్చి11(ప్రజాజ్యోతి): కొన్ని సార్లు అస్సలు ఊహించని రీతిలో ప్రమాదాలు చోటు చేసుకుంటూ ఉంటాయి. ఇలా కూడా జరుగుతుందా అన్ని ప్రమాదం జరిగిన తర్వాత షాక్ అయ్యే రీతిలో ఉంటాయి. తాజాగా అలాంటి ప్రమాదం ఒకటి రాజన్న సిరిసిల్లా జిల్లాలో చోటు చేసుకుం. జిల్లా కేంద్రంలోని 17వ పోలీస్ బెటాలియన్ కు చెందిన కమాండెంట్ తోట గంగారాం(58) జిల్లా కేంద్రంలోని ఒక అపార్ట్ మెంట్ లో అర్ధ రాత్రి డిన్నర్ చేసిన తర్వాత ఫ్ట్ వద్దకు వెళ్లారు. లిఫ్ట్ రాకముందే లిఫ్ట్ వచ్చిందనుకొని డోర్ ఓపెన్ చేసి లోపకి వెళ్లడంతో ఆయన కిందపడి, ఫ్ట్ బెస్‌మెంట్‌లోకి వెళ్లి పడ్డారు. గమనించిన అపార్ట్‌మెంట్ వాసులు ఆయనను అందులోంచి బయటికి తీసి, హుటాహుటిన ఆసుపత్రికి తరంచినప్పటికీ ఫలితం లేకపోయిం. చాలా ఎత్తు నుంచి ఆయన బెస్‌మెంట్‌లో పడటంతో అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య రేఖ, ఒక కొడుకు సతీష్ కుమార్, ఇద్దరు కూతుర్లు గౌతమి, మీనల్ ఉన్నారు. గంగారం సొంత ఊరు నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలం సిద్దులం గ్రామంగా పోలీసులు తెలిపారు.

## పాకిస్థాన్‌లో సంచలన సంఘటన

### ప్రయాణికులతో వెళ్తున్న రైలు హైజాక్ మిలిటెంట్ల చెరలో 400 మంది ప్రాణాలు తుపాకీ కాల్పులు. రైలు ఆధీనంలోకి తీవ్ర భయాందోళనలో ప్రయాణికులు

న్యూఢిల్లీ,మార్చి11(ప్రజాజ్యోతి): సినిమాల్లో చూసినట్టుగా అచ్చం అలాంటి సంఘటనే పాకిస్థాన్‌లో చోటుచేసుకోవడం తీవ్ర కలకలం రేపుతోం. పట్టాలపై ప్రయాణికులతో వెళ్తున్న రైలును ప్రత్యేక దేశం కోసం పోరాడుతున్న కొందరు హైజాక్ చేశారు. బహిరంగంగా తుపాకీ కాల్పులు చేసి రైలును తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ప్రయాణికులను బయటకు



పంపకుండా రైలును తమ నియంత్రణలోకి పెట్టుకున్నారు. పట్టాలు పేల్చి ప్రయాణికులను బందీలుగా తీసుకోవడంతో పాకిస్థాన్‌లో తీవ్ర భయాందోళన ఏర్పడిం. వారి చేతిలో 400 మంది ప్రయాణికుల ప్రాణాలు ఉండడంతో ప్రపంచవ్యాప్తంగా ఈ సంఘటన సంచలనం రేపుతోం. ఈ ఘటన వివరాలు ఇలా ఉన్నాయి.పాకిస్థాన్‌లోని బలూచిస్థాన్ ప్రావిన్స్ ప్రత్యేక దేశం కావాలని బలోచ్ లిబరేషన్ ఆర్మీ తీవ్రస్థాయిలో ఉద్యమిస్తోం. వేర్పాటువాదుల ఆందోళనతో పాకిస్థాన్ అట్టుడుకుతుండగా.. తమ ఉద్యమంలో భాగంగా మంగళవారం రైలును హైజాక్ చేశారు. బలూచిస్థాన్‌లోని క్వెట్టా నుంచి ఖైబర్ పఖ్తుంఖ్వాలోని పెషావర్‌కు జాఫర్ ఎక్స్‌ప్రెస్ రైలు బయల్దేరిం. పెషావర్ వెళ్తున్న జాఫర్ ఎక్స్‌ప్రెస్‌ను బలోచ్ ఆర్మీ హైజాక్ చేసిం. పెద్ద ఎత్తున కాల్పులు చేయడంతో ప్రయాణికులు భయాందోళన చెందారు. బలూచిస్థాన్‌ను ప్రత్యేక దేశంగా చేయాలని బలూచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్‌ఏ) డిమాండ్ చేస్తోం. ప్రయాణికులతోపాటు పోలీస్ సిబ్బం కూడా మిలిటెంట్ల చేతిలో బందీలుగా ఉన్నారు. రైలును హైజాక్ చేసే సమయంలో జరిగిన కాల్పుల్లో పాకిస్థాన్‌కు చెంన ఆరుగురు మిలిటరీ సిబ్బం మృతి చెంనట్లు బీఎల్‌ఏ ప్రకటించిం. పాకిస్థాన్ సైన్యం ఎలాంటి ఆపరేషన్‌కు ప్రయత్నించినా ప్రయాణికులందరినీ చంపేస్తామని బీఎల్‌ఏ హెచ్చరించింది.రైలు హైజాక్ వార్త పాకిస్థాన్‌లో సంచలనం రేపగా.. వెంటనే భద్రతా సిబ్బంది అప్రమత్తమైం. మిలిటెంట్ల చేతిలో చిక్కుకున్న ప్రయాణికులను విడిపించేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నారు. దేశ అత్యున్నత భద్రత బలగాలు రంగంలోకి దిగాయి. దేశంలోని అన్ని భద్రతా వ్యవస్థలు సహాయ చర్యల్లో నిమగ్నమయ్యాయని పాకిస్థాన్ మీడియా వెల్లడిస్తోం. రైలు హైజాక్‌పై ప్రభుత్వ వర్గాలు అప్రమత్తమై ప్రయాణికులను సురక్షితంగా విడుదల చేయించేందుకు ఉన్న మార్గాలను అన్వేషిస్తున్నాయి.

## మారిషస్ పర్యటనలో ప్రధాని మోడీ

### అత్యున్నత పురస్కారంతో సత్కారం



న్యూఢిల్లీ,మార్చి11(ప్రజాజ్యోతి): భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మారిషస్ దేశ అత్యున్నత పురస్కారం దక్కింది. తమ దేశ అత్యున్నత పురస్కారం 'ది గ్రాండ్ కమాండర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ది స్టార్ అండ్ కీ ఆఫ్ ది ఇండియన్ ఓషన్'ను మోదీకి ఆ దేశ ప్రధాని నవీన్ రామ్‌గులాం ప్రకటించారు. ఈ గౌరవాన్ని దక్కించుకున్న తొలి భారత ప్రధానిగా మోదీ ఘనత సాధించారు. ప్రస్తుతం మారిషస్ పర్యటనలో ఉన్న మోదీ.. ప్రధాని నవీన్‌చంద్ర రామ్‌గులాం, ఆయన సతీమణి వీణా రామ్‌గులాంలకు 'ఓవర్సీస్ సిటిజన్‌షిప్ ఆఫ్ ఇండియా (ఓసీఐ)' కార్డులు ప్రకటించారు. పర్యటనలో భాగంగా అక్కడున్న భారతీయులతో ప్రధాని మోదీ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదేళ్ల క్రితం సరిగ్గా ఇదే రోజున మారిషస్‌కి వచ్చాను. అప్పటికీ హోలీకి పది రోజులే ఉంది. ఈ సారి హోలీ రంగులను నాతో పాటు భారత్‌కు తీసుకెళ్తా. ఈ ప్రాంతానికి వస్తే నా సొంత ప్రదేశంలా అనుభూతి కలుగుతుంది. మనమంతా ఒకే కుటుంబం అంటూ ప్రసంగించారు. అనంతరం.. తనను అత్యుత్తమ పురస్కారంతో సత్కరించిన మారిషస్ ప్రధానికి ధన్యవాదాలు తెలిపారు.

## ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో కొనసాగుతున్న ఆపరేషన్

### రోబోలను రంగంలోకి దింపిన అధికారులు

నాగర్‌కర్నూలు,మార్చి11(ప్రజాజ్యోతి): ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో రెస్క్యూ ఆపరేషన్ 18వ రోజు కొనసాగుతుంది. మంగళవారం రోబోలతో రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. ఇప్పటికే టన్నెల్‌లోకి అన్వీ రోబో బృందం వెళ్లింది. డేంజర్ జోన్‌లో రోబోలతో తవ్వే ప్రయత్నం చేశారు. క్యాడవర్ డాగ్స్ గుర్తించిన రెండు చోట్ల తవ్వకాలు మొదలు పెట్టారు. కాగా.. సాయంత్రానికి రెండు మృతదేహాలు వెలికితీసే అవకాశం ఉంది. కేరళకు చెందిన క్యాడవర్ శునకాలు మృతదేహాల ఆనవాళ్లు పసిగట్టాయి. దాంతో ఆ ప్రాంతంలో తవ్వితే ఒకరి మృతదేహం బయటకు తీశారు. అతి కష్టం మీద మరో ఐదడుగులు తవ్వారు. ఇంజనీర్ ఆచూకీని కనుగొన్న ప్రాంతానికి కొంచెం అటు ఇటుగా మరో ముగ్గురు ఉన్నట్లు అనుమానిస్తున్నారు. మరో ఇద్దరి జాడ లభించే అవకాశం ఉంది. మిగిలిన వారు సొరంగం చిట్ట చివరి భాగం దగ్గర టీబీఎం కట్టర్ సమీపంలో చిక్కుకుని ఉండొచ్చని భావిస్తున్నారు. ప్రస్తుతం టన్నెల్‌లో టీబీఎం మిషన్ కట్టింగ్, డీ వాటరింగ్ కొనసాగుతుంది.శ్రీశైలం ఎడమ కాలువ ప్రాజెక్టు టన్నెల్ నిర్మాణ సమయంలో 8 మంది మృత్యువాత పడిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం టన్నెల్‌లో గౌరావ్ పెనిట్రేటింగ్ రాడార్ , క్యాడవర్ డాగ్స్ సాయంతో తవ్వకాలు కొనసాగుతున్నాయి. రాడార్, శునకాలు గుర్తించిన ప్రదేశాలను డీ1, డీ2, డీ3 ప్రాంతాలుగా విభజించి అక్కడ తవ్వకాలు చేపట్టారు అధికారులు. ఆదివారం నాడు డీ2 ప్రాంతంలో తవ్వకాలు జరిపిన రెస్క్యూ టీమ్స్ ఓ ఇంజనీర్ మృతదేహాన్ని వెలికితీశాయి. రెస్క్యూ ఆపరేషన్ కు అడ్డుపడుతున్న టన్నెల్ బోరింగ్ మెషిన్ (ఃఃఓ) కట్టింగ్, నీటి తొలగింపు పనులు కూడా నిరంతరం జరుగుతున్నాయి. కార్మికుల భద్రతను దృష్టిలో పెట్టుకుని అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఎంతమాత్రం అలసిపోకుండా, బృందాలు ఎప్పటికప్పుడు తమపనిని చురుకుగా కొనసాగిస్తున్నారు. ఎన్డీఆర్ఎఫ్ , రెస్క్యూ టీమ్స్, పోలీసు విభాగం, ఫోరెన్సిక్, వైద్య బృందాలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి.

# నేటినుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

**ఉదయం 11 గంటలకు గవర్నర్ ప్రసంగం**

**ఈనెల 27 వరకు సమావేశాలు**

**19న బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశం**

**ఉభయ సభల ముందుకు పలు కీలక బిల్లులు**

**ప్రభుత్వాన్ని నిలదీసేలా బిఆర్ఎస్ సన్నద్ధం**

**అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ హాజరు**

**అసెంబ్లీ ముందు ఆందోళనలు, ధర్నాలు నిషేధం**

**అసెంబ్లీ వద్ద మూడంచెల భద్రతా ఏర్పాట్లు**

హైదరాబాద్,మార్చి11(ప్రజాజ్యోతి): బుధవారం నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు భారీగా ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇకపోతే ఇప్పటికే అధికారులతో స్పీకర్ ప్రసాదరావు సమీక్షించారు. పలు సూచనలు చేశారు. అసెంబ్లీ పరిసరాల్లో 144 సెక్షన్ అమల్లోకి వచ్చింది.. తొలిరోజు ఉభయ సభల సభ్యులను ఉద్దేశించి గవర్నర్ జిజిష్టుదేవ్ వర్మ ప్రసంగిస్తారు. 13న గవర్నర్ ప్రసంగంపై చర్చ ఉంటుంది. 14న హోలీ సెలవు కారణంగా అసెంబ్లీకి కూడా సెలవు ప్రకటించారు. 15న గవర్ర్ ప్రసంగానికి సిఎం రేవంత్ సమాధానం ఇస్తారు. ఎస్సీ వర్గీకరణ, బిసి బిల్లులతో పాటు అంశాలు చర్చకు రానున్నాయి. కెసిఆర్ తొలిరోజు హాజరవుతారని ఇప్పటికే కెటిఆర్ సమాచారం ఇచ్చారు. అసెంబ్లీ వద్ద మూడంచెల భద్రత ఏర్పాట్లు చేశారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా నిరసనలు, ర్యాలీలు, ధర్నాలకు పోలీసులు అనుమతులు నిరాకరించారు. ఉదయం 11 గంటలకు అసెంబ్లీలో ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగిస్తారు. ఇప్పటికే అన్ని శాఖల ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం, మంత్రుల సమావేశం జరిగింది. ఆయా శాఖలకు బడ్జెట్ లో నిధుల కేటాయింపుపై ప్రతిపాదనలు సమర్పించారు. ఈనెల 19 లేదా 20న ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క వార్షిక బడ్జెట్ ను ప్రవేశ పెట్టనున్నారు. ఈసారి మూడు లక్షల 20 వేల కోట్ల బడ్జెట్ ప్రవేశ పెట్టేఅవకాశం ఉంది. మార్చి 29 వరకు అసెంబ్లీ సమావేశాలు కొనసాగించనున్నట్లు సమాచారం. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు ముందు తెలంగాణ భవన్‌లో కేసీఆర్ ఎమ్మెల్యేలతో సమావేశమయ్యారు. అసెంబ్లీలో బీఆర్ఎస్ అనుసరించాల్సిన వ్యూహం పై ఎమ్మెల్యేలకు దిశా నిర్దేశం చేశారు. బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ పై చర్చ లో ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీయాలని నిర్ణయించారు. ఆరు గ్యారెంటీలకు బ్జడెట్ కేటాయింపులపై ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టే విధంగా చర్చలో పాల్గొనాలని కేసీఆర్ సూచించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కూలిన ఘటన పై ప్రభుత్వ తప్పిదం ఉందంటూ ఎత్తి చూపాలన్నారు. కాళేశ్వరం రిపేర్ చేయక పోవడంతోనే పంటలు ఎండుతున్నాయి అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని బీఆర్ఎస్ ప్లాన్ చేస్తోంది. రాష్ట్రం లోని వివిధ అంశాలపై వాయిదా తీర్మానాలు ఇచ్చి.. వాటిపై చర్చ కు గట్టిగా పట్టు పట్టాలని ఎమ్మెల్యే లకు కేసీఆర్ సూచించారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న సందర్భంగా రాష్ట్ర శాసన సభ, శాసన మండలి సమావేశాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, లేవనెత్తిన అన్ని ప్రశ్నలకు త్వరితగతిన పూర్తి సమాచారంతో సమాధానాలు పంపాలని, అసెంబ్లీ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సి.ఎస్ అధికారులకు సూచించారు. బడ్జెట్ సెషన్‌లో సరైన సమాచారం అందించేందుకు సంబంధిత కార్యదర్శులు తప్పనిసరిగా హాజరు కావాలని, శాఖల వారీగా నోడల్ అధికారులను కూడా నియమించుకోవాలని సి.ఎస్ అన్నారు. తదుపరి రోజుల్లో వివిధ శాఖల డిమాండ్లపై చర్చ జరగనున్నందున, వివిధ శాఖల వారీగా పూర్తి వివరాలతో అధికారులు సన్నద్ధం కావాలని సి.ఎస్ పేర్కొన్నారు. శాసనసభ సమావేశాలు జరిగినన్ని రోజులు అసెంబ్లీ ఆవరణలో ఎలాంటి ఆందోళనలు, నిరసనలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో సభ నిర్వహణ, భద్రతా ఏర్పాట్లపై పోలీసు, ఇంటెలిజెన్స్ అధికారులతో స్పీకర్ ప్రసాద్‌కుమార్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఇందులో శాసన సభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, వైస్‌చైర్మన్ బండా ప్రకాశ్, సీఎస్ శాంతికుమారి,ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ.. అసెంబ్లీ సమావేశాలు జరిగినన్ని రోజులు సభ లోపల, వెలుపల శాంతియుత వాతావరణం ఉండాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు శాసనసభకు సకాలంలో చేరుకొనేలా ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. బ్జడెట్ సమావేశాలు ఎక్కువ రోజులు జరుగుతాయని, గతంలో మాదిరిగానే ఈ సమావేశాలకు ప్రభుత్వం, అధికారులు సహకరించాలని కోరారు. సభ్యులు అడిగిన సమాచారాన్ని సాధ్యమైనంత త్వరగా అందించాలని, సమాచారాన్ని తెలుగు, ఉర్దూ, ఆంగ్ల భాషల్లో ముద్రించాలని అధికారులకు సూచించారు. శాసన మండలి చైర్మన్ సుఖేందర్‌రెడ్డి మాట్లాడుతూ... సమావేశాలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమష్టిగా పని చేయాలన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సమావేశాలకు క్రమం తప్పకుండా హాజరుకావాలని సూచించారు. సభ సజావుగా జరగడానికి ప్రభుత్వం నుంచి పూర్తి సహకారాన్ని అందిస్తామని శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు రెండు వారాల పాటు ఈ నెల 27వ తేదీ వరకు సమావేశాలు ఉండే అవకాశం ఉం. ఈ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం పలు కీలక బిల్లులను ఉభయ సభల ముందుకు తీసుకు రానుం. ఎస్సీ వర్గీకరణ బిల్లుతో పాటు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు బిల్లులను ప్రవేశపెట్టనుం. వీటితో పాటు ఇతర బిల్లులు కూడా అసెంబ్లీ, కౌన్సిల్ ముందుకు రానున్నాయి. వివిధ అంశాలు కూడా బడ్జెట్ సమావేశాల్లో చర్చకు రానున్నాయి.అసెంబ్లీ సమావేశాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అన్ని చర్యలు తీసుకున్నారు. ఆందోళనకారులు ఎవరు కూడా అసెంబ్లీ పరిసరాల్లోకి రాకుండా అవసరం అయిన చర్యలు తీసుకుం. అసెంబ్లీ సమావేశాలు సక్రమంగా సాగేందుకు సభ్యులు లేవనెత్తే అంశాలకు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు సమాచారం ఇచ్చేట్లు చూడాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అధికారులను ఆదేశించారు. మరోవైపు..గులాబీ బాస్, మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావాలని డిసైడ్ అయ్యారు. ఈ సారి బడ్జెట్ సమావేశాలకు కేసీఆర్ హాజరుకాబోతున్నట్టు కేటీఆర్ ప్రకటించారు. తెలంగాణ బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయాక.. కేసీఆర్ అసెంబ్లీ సమావేశాలకు రెండు సార్లు మాత్రమే హాజరయ్యారు. గతంలో తన ప్రమాణ స్వీకారం రోజున ఒకసారి.. ఆ తర్వాత బడ్జెట్ సమావేశాల సందర్భగా రెండోసారి మాత్రమే సభకు వచ్చారు.. ఆ తర్వాత కేసీఆర్ అసెంబ్లీకి రాలేదు.. అప్పట్లో కేసీఆర్ శాసనసభకు రావాలని సీఎం రేవంత్ రెడ్డి పలుమార్లు విమర్శించినా కేసీఆర్ పట్టించుకోలేదు. దాంతో ఇదే అంశాన్ని సీఎం రేవంత్ రెడ్డి పలువేదికలపై ప్రస్తావించి బీఆర్ఎస్‌పార్టీని ఇబ్బందుల్లోని నెట్టే ప్రయత్నం చేశారు. ఈ నేపథ్యంలో కేసీఆర్ అసెంబ్లీ సమావేశాలకు రావాలని డిసైడ్ అయినట్టు తెలుస్తోంది..

ఇక గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిం. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు తీసుకున్నారు. అప్పటికే కేసీఆర్, రేవంత్ రెడ్డి మధ్య తీవ్రస్థాయిలో విభేదాలు ఉన్నాయి. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రేవంత్ రెడ్డికి జైలుకు పంపించారు. ఆ తర్వాత తన కుమార్తె పెళ్లికి కూడా రేవంత్ రెడ్డి బెయిల్ వచ్చే పరిస్థితిని కల్పించారు. అప్పటినుంచి రేవంత్ రెడ్డి వర్సెస్ కేసీఆర్ సీన్ మారిపోయిం. గతంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రేవంత్ రెడ్డిపై వ్యక్తిగతంగా పగ తీర్చుకున్నారని విమర్శలు ఉన్నాయి. కానీ గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోవడంతో కేసీఆర్ అసెంబ్లీ సమావేశాలకు రావడానికి ఇష్టపడటం లేదు. ఈ నేపథ్యంలో మాజీ మంత్రులు కేటీఆర్, మేనల్లుడు హరీష్‌రావు తదితర నేతలు కాంగ్రెస్ సర్కార్‌తో అసెంబ్లీలో ఢీ అంటే ఢీ అని తలపడుతున్నారు. కేసీఆర్ రావాలని, తగిన సూచనలు ఇవ్వాలని రేవంత్‌రెడ్డి కోరారు. అయినా కేసీఆర్ పట్టించుకోలేదు. కానీ రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో అసెంబ్లీకి వెళ్లాలని కేసీఆర్ డిసైడ్ అయినట్టు తెలుస్తోంది.

తాజాగా రాష్ట్రంలో టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో రెండు సీట్లలో బీజేపీ ఘన విజయం సాధించిం. ఇక ఎన్నికల్లో గ్రాడ్యుయేట్ అభ్యర్థిగా పోటీ చేసిన అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి ఓడిపోయారు. అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనపై వ్యతిరేకత వుందనేందుకు%ా% ఇటీవల పట్టభద్రుల ఎన్నికల ఫలితాలు సూచిస్తున్నాయి. ఈ నేపథ్యంలో 12 నుంచి మొదలుకానున్న బడ్జెట్ సమావేశాలకు కేసీఆర్ వెళ్లాలని నిర్ణయించినట్టు బీఆర్ఎస్ నేతలు చెబుతున్నారు. మొత్తంగా అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ హాజరు అవుతుండటంతో.. సమావేశాలు హాట్‌హాట్‌గా సాగుతాయని ప్రచారం సాగుతోం. ఇక్కడే మరో వాదన సైతం వినిపిస్తోం. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చాక సభను సజావుగా అధికార పార్టీ నేతలు సాగనిస్తే బాగుంటుం. ఒకవేళ అలా జరగకుండా.. వ్యక్తిగత దూషణలకు గితే మాత్రం కేసీఆర్ ఏం చేస్తారనే మాత్రం ఆసక్తికరంగా మారింది.





# అసెంబ్లీలో పోరాడండి

**రేవంత్ రెడ్డిపై పోరాటం చేయండి**

**డిప్యూటీ లీడర్లను నియమిస్తాం**

**రాష్ట్రంలో సమస్యలపై ప్రభుత్వంపై యుద్ధం**

**గ్యారంటీలపై అసెంబ్లీ వేదికగా ప్రభుత్వం నిలదీత**

**పరిపాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా విఫలం**

**తెలంగాణ ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం**

**రాష్ట్ర ప్రభుత్వ అవినీతిపై చీల్చి చెండాడండి**

**ప్రజా వ్యతిరేక కార్యక్రమాలపై నిలదీయండి**

**బీఆర్ఎస్ మీద తప్పుడు నిందలను తిప్పికొట్టండి**

**మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు**

**పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు మార్గనిర్దేశం**

హైదరాబాద్,మార్చి11(ప్రజాజ్యోతి): పరిపాలనాపరంగా తీవ్రంగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం.. రేవంత్ రెడ్డిపై పోరాటం చేయాలని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సూచించారు. తెలంగాణ ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ అవినీతిపై.. ప్రజా వ్యతిరేక కార్యక్రమాలపై చీల్చి చెండాడాలని ఆదేశించారు. బీఆర్ఎస్ పార్టీ మీద రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న తప్పుడు నిందలను తిప్పికొట్టాలని మార్గనిర్దేశం చేశారు. హైదరాబాద్‌లోని పార్టీ ప్రధాన కార్యాలయం తెలంగాణ భవన్‌లో మంగళవారం బీఆర్ఎస్ పార్టీ శాసనసభ, మండలి సభ్యులతో గులాబీ అధినేత కేసీఆర్ సమావేశమయ్యారు. కొన్ని గంటల పాటు జరిగిన ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు కీలక ఆదేశాలు చేశారు. సభ్యులందరూ సభా సమయానికి నిర్ణీత సమయానికి హాజరు కావాలని ఆదేశించారు. తెలంగాణ ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేయాలని సూచించారు. 'రాష్ట్రంలో నెలకొన్న సమస్యలు.. ఎండిన పంటలు.. అందని విద్యుత్, అందని సాగునీరు, కాపోతున్న మోటార్లు తదితర రైతుల సమస్యలపై, తాగునీటి కొరతపై అసెంబ్లీ, మండలిలో పోరాడాలి' అని మాజీ సీఎం కేసీఆర్ మార్గ నిర్దేశం చేశారు.'బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ రిజర్వేషన్ల బిల్లుకు మద్దతుగా గొంతు వినిపించా. గురుకుల పాఠశాలలు నిర్వీర్యమవుతున్న తీరుపై మాట్లాడాలి. ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్.. డీఏల పెండింగ్.. పీఆర్సీ అమలుపై ప్రభుత్వాన్ని నిలదీయాలి' అని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ సూచించారు. మహిళలకిచ్చిన వాగ్ధానాలను నెరవేర్చాలని కొట్లాడాలని చెప్పారు. ఆరు గ్యారంటీల అమలు లో ప్రభుత్వం అనుసరిస్తున్న మోసపూరిత వైఖరిని నిలదీయాలని సూచించారు.'విద్యార్థుల ఓవర్సీస్ స్కాలర్‌షిప్, వైద్య రంగంలో దిగజారుతున్న ప్రమాణాలు తదితర ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ఎండగట్టాలి. దళితబంధును నిపివేయడంపై ప్రశ్నించా. గొర్రెల పెంపకం.. చేపల పంపిణీపై ప్రభుత్వాన్ని నిలదీయాలి' అని సభ్యులకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశించారు. 'కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు పడుతున్న కష్టాలు.. వారి ఆకాంక్షలను అర్థం చేసుకొని వారి గొంతుకగా ప్రభుత్వాన్ని పశ్నించాలి' అని బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ దిశా నిర్దేశం చేశారు.



## సమంతతో మరోమారు నందిని మూవీ

స్టార్ బ్యూటీ సమంత, టాలీవుడ్ స్టార్ దర్శకురాలు నందినిరెడ్డితో మళ్లీ చేతులు కలపబోతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే వీరిద్దరి కలయికలో వచ్చిన జబర్దస్త్, ఓ బేబీ చిత్రాలు ప్రేక్షకులను ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. అయితే ఈ జోడీ మళ్లీ మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌తో రాబోతున్నట్లు తెలుస్తోంది. సమంత సొంత ప్రోడక్షన్ అయిన ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ ద్వారా ఈ చిత్రాన్ని నిర్మించే అవకాశం ఉందని సమాచారం. ఈ సినిమా రీమేక్ కాకుండా ఒరిజినల్ స్క్రిప్ట్‌తో రూపొందనుందని నందిని రెడ్డి ఇటీవల ఒక ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. కాగా ఈ ప్రాజెక్ట్‌పై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఃనిమాల విషయానికి వస్తే.. గతేడాది సిటాడెల్: హనీ బన్నీ అనే వెబ్ సిరీస్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది సామ్. స్పై థ్రిల్లర్‌గా వచ్చిన ఈ వెబ్ సిరీస్‌లో వరుణ్ ధావన్ కథానాయకుడిగా నటించాడు. రాజ్ అండ్ డీకే ఈ వెబ్ సిరీస్‌కు దర్శకత్వం వహించగా.. కే కే మీనన్, సికందర్ ఖేర్, సాకిబ్ సలీం తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటించారు. ఈ సిరీస్ ప్రస్తుతం అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమింగ్ అవుతుంది.



## మళ్లీ నటించేందుకు సిద్ధంగా నటి రంభ

అలనాటి నటి రంభ మరోమారు అలరించేందుకు సిద్ధమయ్యారు. త్వరలోనే తెరంగేట్రం చేసేందుకు రెడీగా ఉన్నారు. 1990ల్లో స్టార్ హీరోల సరసన నటించి మెప్పించారు నటి రంభ. ఈ నటి మరోసారి వెండి తెరపై సందడి చేయనుందంటూ కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. తాజాగా తమిళ నిర్మాత ఓ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఈ వార్తలపై స్పందించారు. ఆమె రీ ఎంట్రీ ఇవ్వనున్నట్లు స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన ఫిల్మ్ ఫెస్టివల్‌లో తమిళ నిర్మాత కలైపులి ఎస్.థాను రీ ఎంట్రీ గురించి మాట్లాడారు. 'రంభ ఆర్థికంగా సెటిల్ అయ్యారు. తన భర్త కూడా పెద్ద వ్యాపారవేత్త. ఆయన ఇటీవల నన్ను కలిసినప్పుడు రంభకు మంచి సినిమాలో అవకాశం ఇవ్వమని కోరారు. అలాంటి ప్రాజెక్ట్ ఏమైనా ఉంటే కచ్చితంగా ఆమెను సంప్రదిస్తానని అతడికి హామీ ఇచ్చాను' అని చెప్పారు. దీంతో త్వరలోనే ఈ నటి రీ ఎంట్రీ ఖాయమని అభిమానులు భావిస్తున్నారు. రాజేంద్ర ప్రసాద్ హీరోగా నటించిన 'ఆ ఒక్కటి అడక్కు' సినిమాతో టాలీవుడ్‌లో గుర్తింపు తెచ్చుకున్నారు రంభ. ఆ తర్వాత వరుసగా స్టార్ హీరోల సినిమాల్లో అవకాశాలు సొంతం చేసుకున్నారు. అంతేకాదు.. దేశముదురు, యమదొంగ సినిమాల్లో స్పెషల్ సాంగ్స్‌లో అదరగొట్టారు. ఈ పాటలు ఇప్పటికీ ట్రెండింగ్‌లో ఉన్నాయి. 2010లో కెనడాలో స్థిరపడిన ఇంద్రకుమార్‌ను వివాహం చేసుకున్నారు. దీంతో కొంతకాలంగా సినిమాలకు దూరంగా ఉంటున్నారు. నటనకు దూరంగా ఉంటున్నప్పటికీ పలు టీవీ డ్యాన్స్ షోలకు న్యాయ నిర్ణేతగా వ్యవహరిస్తున్నారు. చివరిసారి 2008లో వెండితెరపై కనిపించారు రంభ.



## ఒడిషాలో నటి ప్రియాంక

ప్రస్తుతం ఎక్కడ చూసినా మహేశ్ బాబు, రాజమౌళి సినిమా ముచ్చట్లే వినిపిస్తున్నాయి. రాజమౌళి దర్శకత్వంలో స్టార్ హీరో మహేశ్ బాబు నటిస్తున్న ఈ సినిమా అప్‌డేట్స్ కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇందులో ప్రియాంక చోప్రా కీలకపాత్రలో కనిపించనున్న విషయం తెలిసిందే. ఈ నటి పంచుకుంటున్న తన అప్‌డేట్స్ క్షణాల్లో వైరల్ అవుతున్నాయి. తాజాగా ప్రియాంక తన ఇన్‌స్టాలో కొన్ని ఫొటోలు, వీడియో పంచుకున్నారు. ఆ వీడియో చూస్తే, ఆమె ఒడిశా వెళ్లినట్లు తెలుస్తోంది. దానితో పాటు విమానం నుంచి చూస్తున్న ఓ స్టైలిష్ ఫొటోను కూడా ప్రియాంక షేర్ చేశారు.షూటింగ్ కోసమే ఆమె అక్కడకు వెళ్లినట్లు సమాచారం. మార్చి 10న విమానాశ్రయంలోని సిబ్బందితో ప్రియాంక దిగిన ఫొటో కూడా నెట్టింట వైరలైన విషయం తెలిసిందే. లార్జ్ దేన్ లైఫ్ కథలకు రాజమౌళి పెట్టింది పేరు. జక్కన్న ఏం చేసినా దాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, భారీ హంగులు అద్ది ప్రేక్షకులకు అందిస్తారు. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన మరో వార్త కూడా మీడియాలో వైరల్ అవుతోంది. ఈ సినిమాలో రాజమౌళి కాశీ నగరాన్ని చూపనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఎప్పుడూ రద్దీగా ఉండే కాశీలో షూటింగ్ నిర్వహించడం కష్టం. దీంతో నిజంగా కాశీని తలపించేలా అద్భుతమైన సెట్ వేయనున్నారట. ఈ సినిమాలోని కీలక భాగం కాశీ పట్టణానికి సంబంధం ఉంటుందని అందుకే రాజమౌళి ఈ సెట్ వేయనున్నారని సమాచారం. అడవులు, నదులు, ఆధ్యాత్మిక నగరాలు.. ఇలా విభిన్న ప్రకృతి దృశ్యాలతో ప్రేక్షకులను ఎప్పటికీ మర్చిపోలేని సినిమాటిక్ అనుభూతిని అందించేందుకు రాజమౌళి సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

## రికార్డులు సృష్టిస్తున్న ఛావా

### బాహుబలి-2 కలెక్షన్లను అధిగమించి వసూళ్లు

విక్కీ కౌశల్ ప్రధాన పాత్రలో తెరకక్కిన 'ఛావా'రికార్డులు సృష్టిస్తోంది. ఇప్పటికే బీటౌన్‌లో ఎన్నో రికార్డులు తన ఖాతాలో వేసుకోగా.. తాజాగా మరో మైలురాయిని చేరుకుంది. సినీ ఇండస్ట్రీలో చరిత్ర సృష్టించిన 'బాహుబలి 2' రికార్డును అధిగమించింది. దీంతో విక్కీ అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు. రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన 'బాహుబలి 2' అంతర్జాతీయ స్థాయిలో భారతీయ సినిమాకు గుర్తింపుతెచ్చింది. దేశవ్యాప్తంగానూ విడుదలైన అన్ని ప్రాంతాల్లో భారీ వసూళ్లు సొంతం చేసుకుంది. హిందీలో ఈ చిత్రం రూ.510 కోట్లు వసూళ్లు రాబట్టింది. ఇప్పడీ కలెక్షన్లను 'ఛావా' అధిగమించింది. ఫిబ్రవరి 14న విడుదలైన 'ఛావా' ఇప్పటివరకూ బీ టౌన్‌లో రూ.516 కోట్లు వసూళ్లు చేసింది. దీంతో 25 రోజుల్లోనే బాలీవుడ్‌లో 'బాహుబలి 2' రికార్డును అధిగమించి చరిత్ర సృష్టించింది. అంతేకాదు హిందీ చలనచిత్ర చరిత్రలోనే అత్యధిక వసూళ్లు సాధించిన ఆరో సినిమాగా 'ఛావా' నిలిచింది. మరోవైపు ఈ సినిమా ఓటీటీ విడుదల గురించి సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం జరుగుతోంది. దీని డిజిటల్ హక్కులను నెట్‌ఫ్లిక్స్ సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. థియేటర్‌లో సూపర్‌హిట్‌గా నిలిచిన ఈ చిత్రం ఏప్రిల్ 11 నుంచి స్ట్రీమింగ్ కానున్నట్లు వార్తలు వస్తున్నాయి . త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన రానుందంటూ పోస్ట్‌లు షేర్ అవుతున్నాయి. ఈ చిత్రం ఓటీటీ విడుదలయ్యాక అక్కడ కూడా రికార్డులు నెలకొల్పడం ఖాయంగా కనిపిస్తోంది. లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రంలో శంభాజీ మహారాజ్‌గా విక్కీ కౌశల్ ఆయన భార్య యేసుబాయి భోంస్లే పాత్రలో రష్మిక జీవించేశారు.




## నెట్ రన్ రేట్ విషయంలో వెనుకబడ్డ ముంబై

### ఆర్సీబీపై గెలుస్తేనే నేరుగా ఫైనల్లోకి అడుగు!

. ఇక గుజరాత్ పై గెలుపుతో, పది పాయింట్లతోనే ముంబై ఉన్నా, ఆర్సీబీపై గెలుస్తేనే నేరుగా ఫైనల్లోకి అడుగుపెడుతుంది. అయితే ఢిల్లీ కంటే నెట్ రన్ రేట్ విషయంలో ముంబై వెనుకబడి ఉండటంతో సొంతగడ్డ ముంబై లో ఆర్సీబీ తో జరిగే చివరి లీగ్ మ్యాచ్ లో ముంబై గెలవడం తప్పనిసరి. ఆ మ్యాచ్ లో ఓడిపోతే మాత్రం ఢిల్లీ నేరుగా ఫైనల్లోకి ప్రవేశిస్తుంది. ఐపీఎల్లో మాదిరిగా ఇందులో క్వాలిఫయర్ -1, క్వాలిఫయర్-2 మ్యాచ్ లు ఉండవు. లీగ్ దశలో టాప్ లో నిలిచిన జట్టు నేరుగా ఫైనల్లోకి ప్రవేశిస్తుంది. రెండు, మూడు స్థానాలు సాధించిన జట్లు.. ఎలిమినేటర్ మ్యాచ్ కు అర్హత సాధిస్తాయి.. ఆ మ్యాచ్ లో గెలిచిన జట్టు ఫైనల్లో లీగ్ టాపర్ తో టైటిల్ కోసం పోరాడుతుంది. ప్రస్తుతం ఢిల్లీ, ముంబై టాప్-2లో ఉండగా, మంగళవారం మ్యాచ్ ఎంఐకి కీలకంగా మారింది. ఇక డిఫెండింగ్ చాంపియన్ ఆర్సీబీ, యూపీ వారియర్జ్ చెత్త ఆటతీరుతో ఇప్పటికే టోర్నీ నాకౌట్ రేసు నుంచి నిష్క్రమించాయి. ముంబైలో సోమవారం జరిగిన లీగ్ మ్యాచ్ లో గుజరాత్ జెయింట్స్ పై ముంబై ఉత్కంఠభరిత విజయం సాధించింది. టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ముంబై.. నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్లకు 179 పరుగులు చేసింది. హర్మన్ ప్రీత్ కౌర్ కెప్టెన్ ఇన్నింగ్స్ (33 బంతుల్లో 54, 9 ఫోర్లు) తో సత్తా చాటింది. ఆమెతోపాటు వన్ డౌన్ బ్యాటర్ నాట్ స్కీవర్ బ్రంట్ (38), హేలీ మథ్యూస్, అమన్ జ్యోత్ కౌర్ చెరో 27 పరుగులతో సత్తా చాటారు. బౌలర్లలో తనూజ కన్వర్, కశ్వీ గౌతం, ప్రియా మిశ్రా, కెప్టెన్ యాష్లీ గార్డెనర్ కు తలో వికెట్ దక్కింది.

అనంతరం ఛేదనలో గుజరాత్ సరిగ్గా 20 ఓవర్లలో 170 పరుగులకు ఆలౌటై, 8 పరుగులతో విజయం సాధించింది. భారత పుల్ మలి విధ్వంసకర ఫిఫ్టీ (25 బంతుల్లో 61, 8 ఫోర్లు, 4 సిక్సర్లు)తో జట్టు విజయానికి ప్రయత్నించి, విఫలమైంది. ఓపెనర్ హర్లీన్ డియోల్ (24), ఫోబ్ లిచ్ ఫీల్డ్ (22)లకు శుభారంభాలు దక్కినా సద్వినియోగం చేసుకోలేకపోయారు. బౌలర్లలో హేలీ మథ్యూస్, అమెలియా కెర్ కు మూడు వికెట్లు దక్కాయి. షబ్నిమ్ ఇస్మాయిల్ కి రెండు, సంస్కృతి గుప్తాకు ఒక వికెట్ దక్కింది. ఒకవేళ ఈ మ్యాచ్ లో గుజరాత్ గెలిచి ఉంటే, ఢిల్లీతో ఫైనల్ పోరుకి సిద్ధమయ్యేది, కానీ ఓటమితో ఎలిమినేటర్ మ్యాచ్ కు అర్హత సాధించింది.



డబ్ల్యూపీఎల్ 2025 నాకౌట్ మ్యాచ్ లపై స్పష్టత వచ్చింది. తాజాగా ముంబై ఇండియన్స్ తో జరిగిన మ్యాచ్ లో ఓటమిపాలవ్వడంతో గుజరాత్ జెయింట్స్ జట్టు ఎలిమినేటర్ మ్యాచ్ కు అర్హత సాధించింది. ఇక మంగళవారం ముంబై ఇండియన్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య మ్యాచ్ తో ఫైనల్లో అడుగుపెట్టేది ఎవరో తెలియనుంది. ఇప్పటికే ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు పది పాయిం ట్లతో ప్లే ఆఫ్స్ లోకి ప్రవేశిం చింది

## రిషబ్ పంత్ ఇంట్లో వివాహ వేడుకలు..

టీమిండియా స్టార్ క్రికెటర్లు ఉత్తరాఖండ్ లోని ముస్సోరీలో వికెట్ కీపర్-బ్యాటర్ రిషబ్ పంత్ సోదరి సాక్షి పంత్ వివాహానికి హాజరుకానున్నట్లు తెలుస్తోంది. రిషబ్ పంత్ సోదరి వివాహ వేడుకలు మంగళవారం, బుధవారం ముస్సోరీని ఓ ప్రాంతంలో జరగనున్నట్లు తెలిసింది. ఈ వివాహానికి భారత కెప్టెన్ రోహిత్ శర్మ, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ, మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోని హాజరుకానున్నారు. రిషబ్ సోదరి సాక్షి పంత్ వ్యాపారవేత్త అంకిత్ చౌదరిని వివాహం చేసుకోబోతోంది. దాదాపు తొమ్మిది సంవత్సరాలు డేటింగ్ చేసిన తర్వాత వీరిద్దరూ గత సంవత్సరం నిశ్చితార్థం చేసుకున్నారు. 2024 జనవరిలో లండన్ లో జరిగిన ఈ జంట నిశ్చితార్థ వేడుకకు భారత మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోని కూడా హాజరయ్యారు. యూకేలో చదువుకున్న సాక్షి పంత్ సోషల్ మీడియాలో భారీగా ఫాలోవర్లను కలిగి ఉంది. ఛాంపియన్స్ ట్రోఫీ విజేత అయిన భారత జట్టులో రిషబ్ పంత్ సభ్యుడిగా ఉన్నాడు. భారత్ ఫైనల్లో న్యూజిలాండ్ ను ఓడించి మూడోసారి టైటిల్ ను గెలుచుకుంది. డిసెంబర్ 2022లో ఈ వికెట్ కీపర్-బ్యాటర్ ఒక ఘోర కారు ప్రమాదం నుంచి తృటిలో తప్పించుకున్నాడు. అనేక శస్త్రచికిత్సలు, సుదీర్ఘ కాలం తర్వాత క్రికెట్ లోకి తిరిగివచ్చాడు. భారత్ టీ-20 ప్రపంచ కప్ గెలవడంలో సహాయం చేశాడు. టెస్టుల్లోకి తిరిగి వచ్చిన తర్వాత సెప్టెంబర్ 2024లో మ్యాచ్ విన్నింగ్ సెంచరీ చేశాడు అత్యధిక టెస్ట్ సెంచరీలు చేసిన భారత వికెట్ కీపర్ గా ధోని రికార్డును సమం చేశాడు. గత నవంబర్‌లో జెడ్డాలో 2025 ఐపీఎల్ మెగా వేలంలో లక్నో సూపర్ జెయింట్స్ రూ.27 కోట్లకు కొనుగోలు చేసిన తర్వాత రిషబ్ పంత్ ఐపీఎల్ చరిత్రలో అత్యంత ఖరీదైన ఆటగాడిగా నిలిచాడు. శ్రేయస్ అయ్యర్ ను కొనుగోలు చేయడానికి పంజాబ్ కింగ్స్ నిర్ణయించిన రూ. 26.75 కోట్ల బిడ్ ను లక్నో అధిగమించింది. మార్చి 22 నుంచి ప్రారంభమయ్యే ఐపీఎల్ 2025లో రిషబ్ పంత్ లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ గా అధికారికంగా ప్రకటించబడిన సంగతి తెలిసిందే.



## నాకు రావాల్సిన గుర్తింపు రావడం లేదు

### టీమిండియా స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్

కోల్‌కతా నైట్‌రైడర్స్(కేకేఆర్) కెప్టెన్‌గా ఐపీఎల్ 2024 సీజన్ టైటిల్ గెలిచినా.. తనకు రావాల్సిన గుర్తింపు రాలేదని టీమిండియా స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ అన్నాడు. అయినా తాను హార్డ్ వర్క్‌ను కొనసాగించానని తెలిపాడు. ఐపీఎల్ 2024 సీజన్‌లో శ్రేయస్ అయ్యర్ సారథ్యంలోనే కేకేఆర్ టైటిల్ గెలిచింది. శ్రేయస్ అయ్యర్ కంటే ఆ జట్టు మెంటార్‌గా గౌతమ్ గంభీర్‌కే ఎక్కువ గుర్తింపు లభించింది.కెప్టెన్‌గా టైటిల్ అందించినా.. శ్రేయస్ అయ్యర్‌ను కేకేఆర్ రిటైన్ చేసుకోలేదు. దాంతో అతను ఐపీఎల్ 2025 మెగా వేలంలోకి రాగా.. పంజాబ్ కింగ్స్ రూ. 26.75 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసి తమ కెప్టెన్‌గా నియమించింది. తాజాగా జరిగిన ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో శ్రేయస్ అయ్యర్ అద్భుత ప్రదర్శన కనబర్చాడు. అసాధారణ బ్యాటింగ్‌తో భారత విజయంలో కీలక పాత్ర పోషించాడు. 5 మ్యాచ్‌ల్లో 243 పరుగులు చేశాడు. మిడిలార్డర్‌లో అక్షర్ పటేల్, విరాట్ కోహ్లీలతో కలిసి కీలక భాగస్వామ్యాలను నమోదు చేశాడు. %జ%ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో రాణించడం చాలా సంతృప్తినిచ్చింది. నిజం చెప్పాలంటే.. ఇదో ఒక ప్రయాణం. నా జీవితంలోని ఈ దశలో నేను చాలా నేర్చుకున్నాను. వన్డే ప్రపంచకప్ 2023 అనంతరం నేను బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్ కోల్పోయాను. దాంతో నేను ఎక్కడ తప్పు చేశాను? ఏమి చేయాలా? నా ఫిట్‌నెస్ ఎంత మెరుగుపర్చుకోవాలి? అని నన్ను నేను ప్రశ్నించుకున్నాను. ఒక టైమ్ టేబుల్ సిద్ధం చేసుకొని నా శిక్షణను కొనసాగించాను. నేను మెరుగుపరుచుకోవాల్సిన నైపుణ్యాలపై ఫోకస్ పెట్టాను. దేశవాళీ క్రికెట్‌లో వరుసగా మ్యాచ్‌లు ఆడిన తర్వాత ఫిట్‌నెస్ మెరుగుపరుచుకోవడం ఎంత ముఖ్యమో నాకు తెలుసొచ్చింది. ఈ ఏడాది ఆరంభంలోనే నా సమస్యలను గుర్తించాను. ఈ విషమ దశ నుంచి నేను బయటపడిన విధానం, ఈ పరిస్థితులను నేను హ్యాండిల్ చేసిన తీరు.. మరీ ముఖ్యంగా నన్ను నేను నమ్ముకోవడం చాలా సంతోషాన్నిచ్చింది.'అని శ్రేయస్ అయ్యర్ చెప్పుకొచ్చాడు.



## లక్నోకు ఊహించని షాక్..

### గాయంతో దూరమైన మయాంక్ యాదవ్

ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ముగిసిన తర్వాత, ఇప్పుడు అభిమానులు ఐపీఎల్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



ఐపీఎల్ ప్రారంభానికి ఇంకా ఎక్కువ రోజులు లేవు. ఒకవైపు ఈ టోర్నమెంట్ పట్ల అభిమానుల్లో విపరీతమైన ఉత్సాహం నెలకొనగా.. మరోవైపు చాలా మంది ఆటగాళ్లకు గాయాలతో జట్లకు సమస్యలను పెరిగాయి. గాయం కారణంగా జస్‌ప్రీత్ బుమ్రా కొన్ని మ్యాచ్‌లలో ఆడలేడని ఇటీవల వార్తలు వచ్చాయి. ఇప్పుడు మరో స్టార్ బౌలర్ గాయపడి ఐపీఎల్ మొదటి అర్ధభాగానికి దూరంగా ఉండవచ్చని వార్తలు వస్తున్నాయి. లక్నో సూపర్ జెయింట్స్ యువ ఫాస్ట్ బౌలర్ మయాంక్ యాదవ్ గాయం కారణంగా ఐపీఎల్ మొదటి అర్ధభాగంలో ఆడలేడు. , మయాంక్ యాదవ్ తన గాయం నుంచి ఇంకా కోలుకుంటున్నాడు. బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో బౌలింగ్ చేయడం ప్రారంభించాడు. గత ఏడాది అక్టోబర్‌లో బంగ్లాదేశ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో అతను గాయపడ్డాడు. అప్పటి నుంచి పునరావాస ప్రక్రియలో ఉన్నాడు. మయాంక్ యాదవ్ ఎప్పుడు పూర్తిగా ఫిట్ అవుతాడో బీసీసీఐ ఇంకా చెప్పలేదు. కానీ, అతను అన్ని పారామితులను దాటినప్పటికీ, ఐపీఎల్ రెండవ సగం నాటికి మాత్రమే తిరిగి రాగలడని చెబుతున్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com